REGD. NO. M. 3152

30-10-53 శుక్రవారం

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

సంపుటి 25	మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 44

ఘంటసాల బలరామయ్యగారి అస్తమయం



సుప్రసిద్ధ సినిమా నిర్మాత, దర్శకుడు అయిన శ్రీ ఘంటసాల బలరామయ్యగారు 29 తేదీ రాత్రి హృదయ సంచలనమాగిపోయి హఠాత్తుగా మరణించారని తెలియజేయుటకు విచారిస్తున్నాము.

బలరామయ్యగారు 29 సాయంకాలము నుండి తానుతీస్తున్న కొత్తచిత్రం షూటింగు వ్యవహారాలు చూచి, ఈరోజు (30 తేది) చేయవలసిన పనులను వారివారి కప్పజెప్పి, 12 గంటల ప్రాంతంలో యింటికి చేరారని, వెంటనే గుండె పోటువచ్చి, అప్పుడే చనిపోయారని తెలుస్తున్నది.

బలరామయ్యగారికి భార్య, ముగ్గురు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలు, ముగ్గురు సోదరులు వున్నారు. చనిపోవునాటికి బలరామయ్యగారి వయస్సు షుమారు 55 వుంటుంది.

బలరామయ్యగారు స్వయం ప్రతిభతో వున్నతస్థితికి వచ్చినవ్యక్తి. 'బాలరాజు' చిత్రముతో బలరామయ్యగారి పేరు ఆంధ్రదేశమంతా మార్మ్రోగినా, అంతకుముందు గరుడగర్వభంగం, పార్వతీకళ్యాణము, సీతారామజననం చిత్రాలకు దర్శకత్వం వహించారు. బాలరాజు తర్వాత శ్రీలక్ష్మమ్మ, స్వప్నసుందరి, చిన్నకోడలు చిత్రాలుతీసి, ప్రస్తుతం మరొకచిత్రనిర్మాణంలో నిమగ్నులైయుండిరి.

● కొరవ 6-వ పేజీలో

ఆంధ్రభావతరంగాలు ★★★

అన్నిటికి అడ్డుగావున్న రాజధాని సమస్య

లోక్ పార్టీ అభ్యర్థి లచ్చన్నగారిని మంత్రివర్గంలోకి చేర్చుకొనుటకు ఒక ప్రయత్నం జరిగినట్టు తెలుస్తున్నది. మద్రాసులో ఒక తెలుగు మంత్రి యీ సమాలోచనలు జరిపినట్లున్నది. రాజధాని విషయంలో ఒక నిర్థమైన షరతుతో అంగీకారం కుదుర్చుకొనుటకు ప్రయత్నించారు. మరొక బాధ్యతగల కాంగ్రెసు వర్గం, రాజధాని ప్రసక్తి వదిలేస్తే, అందరం కలసి కేటి మంత్రివర్గాన్ని పడగొడదామని లోక్ పార్టీవారి చెవిలో చెప్పినట్టుగూడా విశ్వసనీయమైన వార్త.

కాని యివి రెండుగూడా లోక్ పార్టీ వారికి అంగీకారంకాలేదేమోనని, యిటీవలి వాతావరణాన్నిబట్టి వూహించవలసివస్తున్నది. రాజధాని విషయంలో, ప్రత్యేకంగా ప్రతిపాదించే అవకాశంలేకుంటే, గవర్నరు ప్రసంగానికి సవరణ రూపంగా యీ ప్రతిపాదనచేస్తారని నిన్న బొంబాయినుంచి ఒక వార్త వచ్చింది. అందులో అవిశ్వాస ప్రకటన ప్రసక్తిగూడావుంది. కాని అది విలేఖరుల కల్పిత కథ అని ఆచార్యరంగా ఒక ప్రకటనచేశారు. ఆయన ప్రకటనలో రాజధాని విషయంలో సభ్యులకు స్వేచ్ఛయిచ్చి, ఆయాపార్టీల స్వతంత్ర ప్రతిపత్తికి భంగం లేకుండా, స్థిరమైన ప్రజాస్వామ్య పార్టీల మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుకావాలని తమ పార్టీ కోరుతున్నదని, తమ యీ విధానంలో మార్పులేదని స్పష్టంచేశారు. కాని మైనారిటీగల యీ మంత్రివర్గం, యితర పార్టీ సభ్యులను అగౌరవనీయమైన రాజకీయ ఎత్తులద్వారా చీలదీయుటకు ప్రయత్నిస్తూ, అధికారాన్ని వక్రమార్గాన పట్టించుకొనివున్నదు దానిని ప్రతిఘటించి, దానిస్థానే స్థిరమైన ప్రభుత్వ స్థాపనకు తాము ప్రయత్నించగలమని రంగాగారు ప్రకటించారు.

రంగాగారి యీ ప్రకటననుబట్టి స్థిరమైన ప్రజాస్వామ్య ప్రభుత్వస్థాపనకే లోక్ పార్టీ ధోరణి. మునుపటిదాని యీ విధానంలో ఎలాంటిమార్పు లేదని, గౌరవనీయమైన పద్ధతిలో మంత్రివర్గంతో సహకరించాలనేదే వారి అభిప్రాయమని మనం భావించుకోవచ్చు. ఒక్క రాజధానిప్రశ్నను మినహాయిస్తే, యిప్పుడు మంత్రివర్గము లోక్ పార్టీమధ్య చెప్పుకోతగిన అభిప్రాయభేదాలులేవని మా వూహ. దీనినే మరొకవిధంగా చెప్పవలసివస్తే

● కొరవ 6 వ పేజీలో

ఒకనాడు తెల్ల కలెక్టర్లకు వేసవి నివాసం

రేపు రాష్ట్ర గవర్నరుకు ఎండాకాలపు విడిది

★

'హార్సిలే'కొండ అదృష్టం!

600 జనాభాకు సరిపోయే పట్టణం నిర్మిస్తారట

ఆంధ్రరాష్ట్ర గవర్నరుకు ఆంధ్ర దేశంలోనే వేసవి విశ్రాంతి భవనము నిర్మించబోతున్నారు. అది 'ఆంధ్ర ఆరోగ్యవనం' మదనపల్లికి 11 మైళ్ళ దూరంలోఉన్న 'హర్సిలె' కొండమీద. దీనిఎత్తు 4380 అడుగులు. ఎప్పుడూ మదనపల్లికంటె 18° (ఫారన్‌హీటు) చల్లగా ఉంటుంది. ఇప్పటికే యిచ్చట రెండు పాడుబడిన కట్టడాలు ఉన్నాయి. ఇవి 'బ్రిటిషు' తెల్లపినుగుల పరిపాలనలో హర్సిలే అనే కలెక్టరు మదనపల్లి వేడిమికితాళలేక యీకొండఎక్కి ఉండేవాడు.

—కొరవ 8-వ పేజీలో.

అధికాహారోత్పత్తికి సాధనం శ్రేష్ఠమైన ఎరువులే!

మా★ర్కు
షా వా లెస్
ప్యాడిమిక్చర్

అన్ని పైర్లకు అత్యంత వుపయోగకరమైనవి. ఒక్కసారి వాడిచూచిన ప్రతి రైతు వాటి శ్రేష్ఠతను — ప్రత్యేకతను గుర్తించగలడు.

క్రొత్తగోతాలు - సీల్డుబస్తాలు - 80 పౌన్లు వుంటుంది.

నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటరు

చుండూరు సుబ్బయ్య శెట్టి — — — హెడ్డాఫీసు:- నవాబుపేట - నెల్లూరు

బ్రాంచీలు:- కొడవలూరు (దూడల రంగయ్యగారి మిషనులో) :: స్టోన్‌హౌసుపేట:- కొండా వెంకటసుబ్రహ్మణ్యము

ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినిఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటీశయ్యార్‌రోడ్డు మద్రాసు 17. అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను.

—సం, జ. రై.

ప్ర: ఎ. వి. యం. వారి 'పెద్దరుసుపులు' చిత్రం ఎంతవరకు వచ్చింది?

ఉ: ఇటీవలే ఈ చిత్రం పూర్తి అయింది. ఇందులో ముఖ్యపాత్రలు పోషించిన జమున, రాజశ్రీ, రాజకుమారి, రాజసులోచన, రాజబాబు, రమణారెడ్డి, రేలంగి, ధూళిపాళ, సూర్యకాంతం, రమాప్రభ, మీనా, బేబీ రాణి, మాస్టర్ రవి, మాస్టర్ సుబ్రహ్మణ్యం, మాస్టర్ రాజు, మాస్టర్ రమేష్ మొదలైన వారందరిపైనా ఎ. వి. యం. వారి ఆస్థాన ఫోటోగ్రాఫర్ వి. రామారావు ఆధ్వర్యంలో ఎ. వి. యం. వారి ఆస్థాన ఆర్టిస్టు ఎం. ఆర్. ఆచారి ఆధ్వర్యంలో ఎ. వి. యం. వారి ఆస్థాన ఎడిటర్ ఎం. ఎస్. మణి ఆధ్వర్యంలో ఎ. వి. యం. వారి ఆస్థాన రచయిత ఆరుద్ర మాటలు, పాటలు, ఎ. వి. యం. వారి ఆస్థాన సంగీత దర్శకులు ఎస్. పి. కోదండపాణి సంగీతం, ఎ. వి. యం. వారి ఆస్థాన నృత్యదర్శకులు వి. జె. శర్మ నృత్యాలు, ఎ. వి. యం. వారి ఆస్థాన కళాదర్శకులు ఎం. వి. రాజన్ కళాదర్శకత్వంలో ఎ. వి. యం. వారి ఆస్థాన నిర్మాత ఎ. వి. యం. శరవణన్ నిర్మాణ నిర్వహణలో ఎ. వి. యం. వారి ఆస్థాన దర్శకులు ఎ. వి. యం. రాజన్ దర్శకత్వంలో ఎ. వి. యం. వారి ఆస్థాన సంస్థ ఎ. వి. యం. ప్రొడక్షన్స్ వారి 'పెద్దరుసుపులు' చిత్రం పూర్తి అయింది. ఈ చిత్రం ఎ. వి. యం. వారి ఆస్థాన పంపిణీదారులు ఎ. వి. యం. ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఎ. వి. యం. వారి ఆస్థాన థియేటర్లలో ఎ. వి. యం. వారి ఆస్థాన ప్రేక్షకులకు ఎ. వి. యం. వారి ఆస్థాన ప్రదర్శనకు ఎ. వి. యం. వారి ఆస్థాన ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్ర: ఎ. వి. యం. వారి 'పెద్దరుసుపులు' చిత్రం ఎవరెవరి పాత్రలు ఎలా వున్నాయి?

ఉ: ఎ. వి. యం. వారి ఆస్థాన ప్రేక్షకులు ఎ. వి. యం. వారి ఆస్థాన ప్రదర్శనలో ఎ. వి. యం. వారి ఆస్థాన చిత్రం చూసి ఎ. వి. యం. వారి ఆస్థాన అభిప్రాయాలు ఎ. వి. యం. వారి ఆస్థాన పత్రికలకు ఎ. వి. యం. వారి ఆస్థాన విలేకరులకు ఎ. వి. యం. వారి ఆస్థాన ఇంటర్వ్యూలలో ఎ. వి. యం. వారి ఆస్థాన చెబుతారు.

ప్ర: ఎ. వి. యం. వారి ఆస్థాన ఎ. వి. యం. వారి 'పెద్దరుసుపులు' చిత్రం ఎ. వి. యం. వారి ఆస్థాన ఎప్పుడు ఎ. వి. యం. వారి ఆస్థాన విడుదలవుతుంది?

ఉ: ఎ. వి. యం. వారి ఆస్థాన ఎ. వి. యం. వారి ఆస్థాన ఎ. వి. యం. వారి ఆస్థాన

★ ప్రజలు స్వయంశక్తితో సాధించుకొనలేని అభ్యుదయంలేదు

న్యూయార్కులో రాష్ట్రావతరణోత్సవం



అక్టోబరు 1 తేది న్యూయార్కులో ఆంధ్రరాష్ట్రావతరణోత్సవం జరిగింది. ఆ సందర్భంలో తీయబడ్డ ఫొటో యిది. కూర్చున్నవారు ఎడమనుండి కుడికి: కృష్ణయ్యనాయుడు, డాక్టర్ ఏ. జి. కృష్ణయ్య, కృష్ణరావు. నిల్చున్నవారు ఎడమనుండి కుడికి: జి. ఎ. సుబ్బరావు, ఎ. రావ్.

దీన్ని కార్యరూపంలో రుజువుజేయుటే కమ్యూనిటీప్రాజెక్టుల పరమార్థం

మనదేశ ఆర్థికవ్యవస్థలో వ్యవసాయం ప్రధానమైనట్టిది. మన ప్రజలలో ఐదింట నాల్గవంతులు గ్రామవాసులు. కావున ఇండియా పల్లెలలోనే నివసిస్తున్నది. గ్రామీణులలో అత్యధికసంఖ్యాకులకు వ్యవసాయం ప్రధాన జీవనాధారం. కాని దురదృష్టవశాత్తు వ్యవసాయం దుస్థితిపాలై గ్రామజీవనమే శిథిలమైపోయింది.

మన వ్యవసాయసాగు విధానము చాల పురాతనమైనట్టిది. మనభూమి వుత్పత్తిశక్తి ప్రపంచంలోకెల్ల చాలాతక్కువ. గతంలో మన వ్యవసాయవృత్తి ఎదుర్కొన్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రయత్నములు గావించబడినవి. కాని అనుభవరీత్యా అవన్నీ విఫలమైనవి. ఒకసమస్య పరిష్కారంపైనే దృష్టిపారించి దానికనుబంధసమస్యల పరిష్కారమునట్లు కృషిసాగనందువల్లనే ఆ ప్రయత్నములు విఫలముకాక తప్పలేదు. ఈ సమస్యలన్నీ ఒకదానికొకటి పరస్పరం సంబంధంకలిగి వున్నవనుటకు కార్యాచరణం అధికారోత్సాహ ప్రత్యుద్యమం విఫలం కావడమేచాలు.

స్వతంత్రదృష్టి

కొలదిసంవత్సరాలుగా సాధారణంగా ప్రభుత్వయంత్రాంగం వ్యవసాయం, గ్రామీణజీవితం అభివృద్ధికి కృషిచేస్తూవచ్చింది. వ్యవసాయ, పశుగణాభివృద్ధి, నీటివసతులు, అడవులు, సహకారం, విద్య, ఆరోగ్యశాఖలు గ్రామీణసమస్యల పరిష్కారమునకు కృషిసాగిస్తూవుండినవి. కాని ఏ శాఖకాశాఖ స్వతంత్రంగా వ్యవహరిస్తూ, సమన్వయం లేకుండినవి. కాని పంచవర్ష ప్రణాళిక గ్రామీణసమస్యలమొత్తం ప్రాధాన్యతను గుర్తించి అందుకు సంబంధించిన వివిధశాఖల సమన్వయంతో 'సామాజిక వికాస పథకము'ల ద్వారా గ్రామోద్ధరణ కార్యనిర్వహణకు ప్రభుత్వం సంకల్పించింది.

సామాజికదృష్టిలో మార్పు

ప్రాచీనసంఘంలో పాలకులకు పాలితులకు మధ్య అఖాతముండేది. ఒకరు అధికారం చెలాయించేవారు; మరొకరు అణగిమణగివుండేవారు. అప్పటిప్రజలకు ప్రభుత్వస్థితిగతులతో సంబంధముండేదికాదు. కాని ఆరోజులు పోయినవి. ఇప్పటి పరిస్థితివేరు. పరిపాలనారూపాల్లో భేదాలు వున్నా అందరూ సమానులనే తత్వం ప్రబలింది. అందుకనుగుణ్యంగా పాలనావ్యవస్థ

సామాజిక వికాస పథకాల క్రింద జరిగే శ్రేయోకార్యక్రమం

మారవలసివచ్చింది. దేశానికి సంబంధించిన కార్యకలాపములలో ప్రభుత్వమూ, ప్రజలూ కలసి కృషిసాగించడమనేదే నేడు గోచరిస్తున్న ముఖ్యమైనమార్పు.

కాని ఈ సమ్మేళనం రెండువిధాలుగా సాగుతున్నది. ఒకటి నియంతృత్వవిధానం. ఇందులో పౌరుల స్వకీయభావాలకు - విమర్శలకు తావులేదు. అధికారవర్గానిదే సర్వాధికారం. విన్నది చెప్పిందే వేదం. తదనుగుణంగా వ్యవహరించడమే ప్రజలవిధి! వారిని వ్యతిరేకించేవారు దేశద్రోహులు - ప్రభుత్వశత్రువులు. ఈ విధానం ప్రజలను - ప్రభుత్వాన్ని కార్యరంగంలో ఐక్యంచేయగలిగినా అభ్యుదయదాయకం కాదు. ప్రజలు యంత్రసాధనాలు మాత్రమే. సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో స్వతంత్రంగా ఆలోచించి, తర్కించి, మనస్ఫూర్తిగా ప్రజలు పాల్గొనే అవకాశం నియంతృత్వ విధానము కల్పించదు.

రెండవ విధానం ప్రజాస్వామికం, దీనిక్రింద జరిగే ప్రభుత్వ, ప్రజాసమైక్యత స్వచ్ఛందమైనట్టిది. ఇచ్చట అంగీకారం ప్రాతిపదిక. దేశాభివృద్ధిని ప్రజానీకము ప్రభుత్వముతో కలసి సాధిస్తుంది. స్వకీయభావాలను, విమర్శలను ఈవిధానం ఆహ్వానిస్తుంది. ఈ ప్రజాస్వామిక విధానములో ప్రజలు తమకుతామె ఆలోచించి తర్కించి సంఘసంక్షేమ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా, మనస్ఫూర్తిగా పాల్గొంటారు. ఈ విధానములో ప్రజలు మూగజీవులు కారు; స్వతంత్రులు. ప్రజాస్వామికవిధానంలో ప్రజల వికాసం, వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. జీవనమార్గం ఆనందదాయకం. సంఘపురోభివృద్ధికి ప్రజాస్వామికమే రాచబాట.

సామాజిక వికాస వుద్యమం: దానిలక్ష్యం

ఏ దేశానికైనా రాజకీయ స్వాతంత్ర్యమే ఏకైక పరమావధి కాదు. ఆర్థికాభ్యుదయానికి ఉపకరించని రాజకీయ విమోచనం అర్థరహితం. 1947లో సిద్ధించిన మనరాజకీయస్వాతంత్ర్యం ఆర్థిక పునరుజ్జీవనానికిగల ప్రధాన అవరోధాన్ని తొలగించింది. అదిమొదలు ప్రభుత్వం తన యావచ్ఛక్తిని ఆర్థికాభ్యుదయంపై కేంద్రీకరిస్తున్నది. ఆర్థికాభ్యుదయమే ప్రధానంగా ఇండియా ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికను దేశంలో అమలు జరుపుతున్నది. దీనిని ప్రజాస్వామ్య సాంప్రదాయ పద్ధతులలో సాధించదలచింది. జాతికంతటికీ వుపకరించే కీలకపరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ ప్రణాళికలు, రవాణా మార్గాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సమాజ వికాస పథకాలు, జాతీయవిస్తరణ పథకాలులాంటి ఆర్థిక ప్రణాళికలద్వారా గ్రామోద్ధరణ కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వం వుద్యమించింది. ఎవరి శ్రేయస్సుకోసం ఇవి నిర్మింపబడుతునవో వారి స్వచ్ఛంద సహకారం వున్నప్పుడే సత్ఫలితాలు కలుగుతాయి. అప్పుడే ప్రజల సహకారము లభిస్తుంది. ఈ దృక్పథం మన సాంప్రదాయంలో ప్రతిబింబించవలసివుంది. ఈసంప్రదాయ ఫలితమే మన ప్రభుత్వం ప్రారంభించిన సామాజిక వికాస వుద్యమం.

ప్రజల నైతికాన్ని అర్థంచేసికొని దానికొక స్వరూపమివ్వడమే సామాజిక వికాస వుద్యమ లక్ష్యం. దీనికి కార్యరూపమిచ్చుటకై ప్రభుత్వం సామాజిక వికాసపథకాలు (కమ్యూనిటీ డెవలప్‌మెంటు ప్రాజెక్టులు)ను నిర్వచించింది. ఈపథకాలు దేశాభ్యుదయానికి, దేశ పురోగమనానికి సోపానములు. ప్రజలనిర్మాణశక్తి, దీక్ష, దక్షత, ఉత్సాహం, పరస్పర సహకారంపై సామాజిక వికాస పథకాలవిజయం ఆధారపడివుంది. ప్రభుత్వ ఆధ్వర్యాన జరుగుతున్నప్పటికీ ఈపథకాలు ఎక్కువగా ప్రజలసహాయశక్తులతో సంబంధించినట్టివి. ప్రజలు తమంతటతామే పాల్గొని, కృషిసల్పి, లక్ష్యాన్ని సిద్ధింపజేసికో

● తరువాత 10 పేజీలో

ఇండియా

★ ★

భారతదేశం జనాభా, విస్తీర్ణం వగైరా వివరాలను దిగువ యిస్తున్నాము.

జనాభా	35,68,79,304
విస్తీర్ణం	11,76,864 చ. మై.
గ్రామాలు	5,58,089
పట్టణాలు	3,018
మొత్తం ఇళ్లు	6,43,61,676
పల్లెటూళ్లలో యిళ్లు	5,40,65,388
పట్టణాలలో యిళ్లు	1,03,05,288
గ్రామప్రాంతాలలో యింటికి సగటున జనం	5 4
పట్టణాలలో యింటికి సగటున జనం	6
వ్యవసాయంమీద ఆధారపడినవారి సంఖ్య	24,90,74,901
వ్యవసాయేతర వృత్తులలో వున్నవారు	10,75,53,411
వ్యవసాయం చేసేవారిలో స్వంతభూమి కలవారు	16,73,26,578
కౌలుకు సేద్యం చేసేవారు	3,16,18,073
కూలి కాపులు, వారిమీద ఆధారపడ్డవారు	4,48,09,019
శిస్తులు పుచ్చుకొనేవారు-అంటే భూకాందార్లు కాక-వారిపై ఆధారపడ్డవారు	53,21,231



చిన్నకథ

★ కులతత్వం ★

మూలం: జి. బి. వైద్య ❊ అనువాదం: 'శర్మ'

"ఆ అమ్మాయి నే పెండ్లిచేసికొంటావని చెప్పటానికి నీకెంత ధైర్యముండిరా! ఊరికి ముందిది, మూడిముద మీపంగాలేదు, పోట్లాడ్డానికంతు పుట్టలా జాతి చదువు చెప్పస్తా న్నావ! ఏంతాయింది వీడపటం చేతగాదు చెల్లిచెయ్యమని అడుగుతున్నావ్" అని యింటి కెర్రుస్త లేచాడు భలీరావు.

"ఆ పిల్లను చెయ్యిపోతే నేనలు పెళ్లే చేసికోను" అని ఘరాఘుండిగా పోయిజాతి చెప్పేశాడు.

"అయితే నన్ను జాతికొడుకుకేం. చెడ బుట్టావు జాతిని పుట్టి. ఎర్రిని ఏగానిఅయినా లేని ఏ అజాతిదాన్ని చేసుకొడుకు పెళ్లిచెయ్యాలని తండ్రి ఒప్పుకొంటాడురా! నీకు చిల్లిగవ్వ ఆస్తి యిస్తే అప్పడను." అని గర్జించాడు తండ్రి.

"ముష్టిలయం, బాహుపుష్టి వున్న వాడికి అస్తి అక్కర్లా. కాలు తొక్కినోట నీర్లు పుట్టించేళక్తి వుందిగా. నువ్వుకవ యింకుపు ఒప్పుకోకపోతే చచ్చానను" అనేసి మహా నీచుడైన సానుమంతుని విందుతో పోయిజాతి యింట్లోంచి వడది వెళ్లిపోయాడు.

మాతిండల్ గ్రామానికి గూండాలకుగాని, దోపిడి ముఠాలకుగాని తిక్కుకు వీంలేదు. చట్ట విరుద్ధంగా ముద్యం చయాపదేయటం, దూరపు ఊర్లనికొల్లగొట్టటం యింకా యిటువంటి ఘోర కార్యాలు చేయటం వీరిపని. ఇంగ్లీషుకారి ట్రైంలో "మహాత్మా గాంధిజై" అని నిజము వాదంతో ఉద్యమంలో దూకాడు. గాంధిజీ సాత్యాంతరంగుడా వీరుకి, విద్యానికి ఒకేకుటుంబం అన్నట్లు బ్రాహ్మణులమోద లండా ఎత్తటానికిదాడ యిలే యుద్ధవాదం మొదలుపెట్టాడు. మహాత్మాగాంధిని హత్య చేసింది బ్రాహ్మణుడు కనక మొత్తం ఆ జాతి పై కసితీర్చుకోటానికా అన్నట్లు.

నీర్లలో వుండేవాడు చేపలను శత్రువులుగా చేసికోడాడని ఒ సామెతవుంది. అట్లాగే బ్రాహ్మణుడైన భలీరావు చాణక్య చాతుర్యంతో అందరితో మెలగుతూ వుంటాడు. పెద్దరాజకీ- బంగారంవంటి క్షేత్రాలు. యివి అతని అనుచరులకు మరీ ఇష్టమైన వి అయిపోయాయి.

"పంటలను ఎక్కువగా పండించండి" (Grow more food) పుద్యమంలో కూడా లభూమరులు ఇచ్చినపుడు ఇంట యింటికి చేరేదాకా గుండెల్లో రైర్లు పరుగెత్తుతూనే వున్నాయి.

ఇంటిపేర్లు పట్టడంలో భలీరావు ఘనుడని చెప్పచ్చు. తన యింటిపేరునే "నుర్లక్ష" నుంచి సూర్యవంశానికి చెందేట్లు "సూర్యాంసి" కి మార్చేశాడు. "జాదవ్" యింటిపేరైన అజాతిరావు జమాశ్రితో తనకొడుకు వలపు బంధంలో పడ్డప్పుడు భగవాన్ శ్రీ కృష్ణుని వంశం అయిన "యాదవ్" అనేదానికి "జాదవ్" క్షీణదశకు చెందిన పేరని ఆరాతీశాడు. కనక "సూర్యాంసి" లకు "జాదవ్" లు తక్కువ. అని వాదం. తదనుగుణంగా మిలటరీనుంచి మెడల్ రిబ్బన్స్‌తో రిటైర్ అయిన సుబేదారు అజాతి రావును గ్రామం అంతా గౌరవించినా భలీ రావు మటుకు తన కొడుకు తక్కువకులానికి చెందినవారని కొల్లాదశూడదని పట్టుబట్టాడు. పిర్లమీద, వార్లమీద నిందలు కూడా యింకా విధంగా చెప్పుకొచ్చాడు. భలీరావుకు మోసంచేయు కనక మనతవం లేనివాడని, వాయి జాతి అతనికి పుట్టిన కొడుకు కాదేకాదని నిజమైన సుపుత్రుడెవరూ తండ్రిని ఎదిరించలేడని పిర్లవాదం. భలీరావుకు మోసంచేసినమాట వాస్తవమే కాని "మోదరక"గా వుండాలని పీవ్ చేయించాడు, అందుకల్ల పిర్లమాటలకు జవాబు యివ్వదలచుకోలా.

స్కూల్‌లో పై క్లాస్‌లకు భారత రాజ్యాంగంలో మార్పులను బోధన చేయాలని భలీ రావుకు డిపార్టుమెంటల్ ఆర్డర్స్ వచ్చాయి. పై క్లాస్‌వార్లకే కాకుండా గ్రామస్థులనుకూడా సమాజసరచి స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం, సమాన హక్కులు, సమాన అవకాశాలు మొదలగు విషయాలమోద దండికొట్టి తన అవగాహన వార్లుచేత వార్లని మెప్పుల్నిచేశాడు. పోయిన ఎలుకులడి మళ్లీ మడించుకొన్నవనే విశ్వాసం కలిగింది.

ఆ సాయంకాలం కొడుకుతో పొట్లాట మూలంగా కచ్చిన రోషావేశం అంతాపోయి ప్రశాంత చిత్తుడై భవిష్యత్తును గూర్చి ఆలో చించటం మొదలుపెట్టాడు. ఇంతలో హఠా త్తుగా "మహాత్మాగాంధికిజై" కేకలతో కర్తులు, కొడవళ్ళు, తుపాకులతో సాయుధులైన వైశాంతం మట్టేసింది.

భలీరావుకు యీ గోలఅంతా ఏమిటో అర్థంకాలా. కురుక్షేత్రంలో పాండవులు మాదిరిగా ఆ మట్టేసిన వ్యతిపక్షకర్తంలో పరిగ్గా రండంటే రండంటకల పెనక తన పరాపోపన్యాసం విని హర్షధ్వనులు చేసినవాడండటంకూడా గమనించి ఆశ్చర్యంతో కొయ్యబారిపోయాడు. ఈ ఆశ్చర్యంలోంచి తేరుకోకోలోగానే ఒక వల్లటి విగ్రహం ఠీవిగా మాట్లాడటం ప్రారంభించింది, "దుష్టులయిన మీ కొడుకులు దుర్మార్గాలతో మా పిల్లలమోద కన్నువేయటం మాకు తెలుసు. అయితే మా పిల్లలను గ్రామాంతరం పంపించే ధైర్యం మాకులేదు. మీకుకూడా కన్నకూతుర్లు వున్నారుకదా. యీ తుర్కిముండలని ఎందుకని అంటట్టరు? మీ కొడుకులు చదువులు వెలగబెట్టారుకదా అని రజస్వల అయిన మాపిల్లలకు ద్వేషభోధలు వ్రాయాలనివుందా?" ఇట్లా అంటూండగానే ఒకడు ఒక కట్టవుత్త రాజు తుమ్మరించాడు వార్లమీద. "ఉత్తరాజు! ఛీ! మామూలను యింకా మసిబూయటానికి" అని మోహన మోహమాప అవమానంతో అరిచాడు. "ఏదీ! దుర్మార్గుడైన హాయిజాతి ఎక్కడ! వుంచే పుచ్చెను మొంకా ఇల్లే పగలగొట్టి వాడిబాలుకు ముక్కలుయిస్తా" అని మిలిటరీవాడు తెవకుగల గౌరవం కాపాడు కోటానికి ఎటువంటిపరైనా భీస్తాదనేట్లు అజాతిరావు అరిచాడు.

హెడ్మాస్టరు ఏం తెలీని వాడిలాగే నటిస్తూ "యీ గోలఅంతా ఏమిటి?" అని గుంపుని అడిగాడు. "మిమ్మల్ని అందరిని తురిమినపుడు గాని తెలీదులే" అన్నాడొక కొదవలి పుచ్చు కొన్నవాడు. "బుద్ధిగావుండండి మవం యిక్కడికి వచ్చింది. దియ్యం ఏర్పాటుచేయటానికి గాని కయ్యం కాదు" అని తెల్లగా నెసిన తన వర్గం అధికారంతో కాంతకారం ఆ గుంపుకు శాంతపర్చటానికి మాట్లాడాడు.

హాయిజాతి విగ్రహానికి కాగానేవుంటాడు. మంచి అటుగాడు. "మా అమ్మాయికి ఎంత మంచి వరుడు" అని ఆశీర్వదించి మాతృశ్రీజా మనస్సులో అనుకొన్నారు. అందులో మోహన కల్లిఖూడా ఒకటె. ఈ యిన్‌స్లేమన్ కోబాల్లో కొదపోక" అని మితిమీరి పోతుంటే ఎంత తొందరలో సాధ్యమైతే అంత తొందరలో తన పిల్లని యిచ్చి అతనికి చెయ్యాలనివుంది. అంతేగాదు వయసుకు 'అల్లుడు' అని పిలవటం మామూలే అయితే.

హాయిజాతి తన ప్రియురాలి తల్లికి యీ విషయం చెప్పినపుడు ఆమె మంచినయ్యి కనక గొయ్యి స్థితిలో పడ్డది. అల్లుడుగా హాయిజాతిని పోగొట్టుకోటం ఆమెకు సమ్మతం కాదు. అట్లాఅని ఖలీచేయమనేస్థి చేయటం ఆకరికన్నా యిష్టంలేదు. అందుకని ఏదీ భాషణం చేయలేక యీ క్లేశలేఖలన్ని పోనుదీసి నాటకం ఆడిపించింది.

●కొరవ 9 చేశలో

మైకాగనుల తవ్వకంలో నిపుణుల సహాయం

మైకామైనింగులో యిప్పటికంటె పుత్తమపద్ధతులు అవలంబించేట్లు చేయుటకు కేంద్రప్రభుత్వం నియమావళిని నవరింపనున్నపట. ఈ నియమావళి ప్రకారం ప్రతిగని యజమాని ఒక నిపుణుని తప్పక నియమించుకోవలసి వుంటుంది. మైకామైనింగును ప్రోత్సహించుటకొరకే యీనియమావళి పవరణ జరగగలపట.

శాస్త్రబద్ధమైన మైనింగు జరిగినపుడు పుత్పత్తిని యిప్పటికంటె హెచ్చుగా గావించుటకుగూడా అవకాశముంటుంది.

ముఖ్యవార్తలు ★ ★ ★

జిల్లాబోర్డులకు అనధికార ప్రత్యేకోద్యోగుల వార్త

జిల్లాబోర్డులకు అనధికార ప్రత్యేకోద్యోగులను నియమిస్తారనేవదంతి నిరాధారమైనదని తెలుస్తున్నది. డిప్యూటీమంత్రుల నియామకం కూడా వుండదని, వుంటే ఒకరిద్దరు మంత్రులు కానపథి సమీకరణంలోగా తీసుకోబడవచ్చు వనికూడా తెలుస్తున్నది.

❊

అంబేత్కర్: అశోకమెహతా

ఇక జనరల్ ఎన్నికలలో బొంబాయి నగరం నుండి పార్లమెంటుకు పోటీచేసి ఓడిపోయిన కేంద్ర మాలీమంత్రి అంబేత్కర్, సోషలిస్టు నాయకుడు అశోకమెహతాగారలు, రిపబ్లికన్ పార్టీ ధండారా ద్వినభ్యనియోజక వర్గంనుండి రైఎలక్షన్‌లలో పోటీచేయబోతున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు సభ్యులు ఎన్నికైయుండి, వారి సభ్యత్వాలను ఎలక్షన్ కమిషన్ రద్దుచేసివుండివది.

గెల్చినా ఓడినా ఒకేపారి ఒకేనియోజక వర్గంనుండిపోయి పార్లయింటులో కూర్చోవాలనుకొన్నట్లుంది అంబేత్కర్ - అశోకమెహతా ఎలక్షన్ జంట! కాని యీ ఎన్నిక జరగకుండా సుప్రీంకోర్టు కాకాక్షిక వుత్తర్వునిచ్చింది.

❊

త్రివేది పర్యటన

పశ్చిమాంధ్ర గవర్నరు త్రివేది తొలివర్యటన 26 తేది తూర్పుగోదావరిలో ప్రారంభమైంది. ఉభయ గోదావరులు, కృష్ణజిల్లాలలో పర్యటించి 6 తేది కర్నూలు చేరుకోగలరు. ఆంధ్రక్రైస్తవ పరిజనులు, వారి ఆచారవ్యవహారాలు, వారిసమస్యలు యివన్నీ తెలుసుకోడమే త్రివేది సంచార వుద్దేశ్యంగా కనబడుతుంది.

❊

మణిలాల్ విడుదల

గాంధీజీమనుమడు మణిలాల్ గాంధి దక్షిణాఫ్రికాలో మలాబారి వినవక్షణ నిరసనోద్యమంలో పాల్గొన్నందుకుగా విధించబడ్డశిక్ష అనుభవించి విడుదలయ్యాడు. వైల్లో తనకు అర్థాకలితో పెట్టారని, ఆరోగ్యం చెడిపోయేట్టు కష్టం చేయించారని ఆయన ప్రకటించాడు.

❊

మతరాజ్యం పాకిస్థాన్

పాకిస్థాన్ను మతరాజ్యంగా రూపొందించ మను ఆరాజ్యాంగ నిర్మాతలు ప్రయత్నిస్తు

●కొరవ 9 చేశలో

శాస్త్రీయమైన
భృంగామలకతైలం
డాక్టర్ సి. రామయ్యంగారు,
కల్పాశ్రమము — నెల్లూరు.

పాత్రుడుగారి బాల సంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్లీన్ను వ్యాధులను నివారించును.
డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
10, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోన్ నం 85254 ది.
బ్రాంచి:. 7, పారంగపాణిగోపాల తూర్పువీధి — కుంభకోణము.
ఈ అన్ని మందుల షాపులలోను దొరుకును

జిల్లాలో వందలకొలది చెరువులకు గండ్లు!

తుపాను కల్గించిన బిభత్సం: కొన్నితాలూకాలలో పైర్లకు అనుకూలం!

దర్శితాలూకాలో చెరువులకు, పంటలకు తీరనినష్టం

ఇటీవల వారంరోజులు ఎడాతెరిపిలేకుండా కురిసిన వర్షాలవల్ల దర్శితాలూకాలో సజ్జ, జొన్న, కొర్రపైర్లు దెబ్బతిన్నవి. తాలూకాలో ఫుడ్ ప్రొడక్షన్ స్కీము క్రింద పదిలక్షలు ఖర్చు పెట్టి యిటీవల నిర్మించిన అనేకచెరువులు తెగిపోయాయి.

ఆరుద్ర, పునర్వసుకార్తెలలో వర్షం పడినందున పైర్లు ఆలస్యంగా వేశారు. సజ్జకు అదను తప్పినందున, అది కొద్దిగావేసి కొరవ కొర్ర, జొన్న, ప్రత్తివేశారు. ఎక్కువగావేసిన కొర్ర వర్షాలకు గింజపట్టక ఎగురుపోయింది. రైతులకు ప్రాణాధారమైన వ్యాపారపంటలగు ప్రత్తి, ఆముదాలు, జనుముకూడ దెబ్బతిన్నవి ప్రత్తికి తెల్లతెగుళ్ళుతగిలి మాడచకపోయింది. ఆముదాలు పురుగులినిపోయినవి. జనము బాగా ఆకులకు విడిక్రలుగ వుంది. ఇటీవల మార్కాపురం, కంభంనుండి కొని తెచ్చివేసిన వరిపైరుకు క్రొత్తరకం ఎర్రతెగుళ్ళు తగులుటేగాక, చెరువులు తెగినందున నాశనమైనవి. వెల్లువలవల్ల ఎన్ని చెరువులు తెగిందీ వార్తలందడంలేదుగాని, పడమటి వీరాయపాలెం, అలవలపాడు, నాయుడుపాలెం, బయ్యవరం. కల్లూరు వగైరాలు తెగినట్లు తెలుస్తున్నది. ఈవర్షాలు రైతులకు తీరని నష్టాన్ని కల్గించినవి. ప్రభుత్వం నష్టాన్ని విచారించి, తగినసహాయం చేయవలెను.

—రావిపాటి మహానంద

పొదిలెతాలూకాలో 7 చెరువుల నష్టం

మా తాలూకాలో యిప్పటికి 6 అంగుళాల వర్షంపడింది. శివరాయునపేట, వత్తూరు, తలమళ్ళ, చిమట, వల్లాయపాలెం వగైరా 7 చెరువులు తెగినవి. నిల్వవున్న పైర్లకు, కొరతిగనష్టం. ఇక వర్షాలు ఆగనిచో పూర్తి నష్టము. వరిగపైరువేయుటకు అధికవర్షాలవల్ల వీలుపడియునవి. పూరిళ్ళు, గుడిసెలు ఎన్నో పడిపోయి నష్టం కలిగింది. బీదలకు పనులులేక, డబ్బులేక తిండికి గిలగిలలాడుతున్నారు.

— కె. నారాయణస్వామి

కావలితాలూకా పైర్లకు అనుకూలం

16 తేది నుండి మా తాలూకాలో షుమారు 20 పదునైనపైగా వర్షం కురిసింది. ఈ వర్షాలకు తాలూకాలోని చెరువులన్నీ నిండినవి. పైర్లు చాల బాగున్నవి. ఇప్పుడు (27 తేది) గూడా వర్షం పడుతూనేవుంది. ఇంకాగూడా వర్షాలుండిన చెరువులుతెగి నష్టం జరుగగలదని రైతులు ఆందోళనపడుతున్నారు. ఇప్పటి వరకు చెరువులు తెగినట్లు వార్తలులేవు.

— కేతాపుల ఆదినారాయణరెడ్డి,
తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి

• • •

అనుమకొండ చెరువు

ఈ వర్షాలు సుభిక్షాన్ని సూచిస్తున్నాయి. తాలూకాలో చెరువులేమీ తెగిపోలేదు. ఒక్క అనుమకొండ చెరువుమాత్రం అలందరస్థితిలో

వుంది. వర్షంలేదని మూడు సంవత్సరాలనుండి నాపోయిన రైతాంగం, యీ వర్షం వద్దు అని ప్రార్థిస్తున్నది. మంచి పంటలుంటాయని ఆశిస్తున్నాము.

ఉదయగిరి తాలూకాలో 20 పదునైన వర్షం వింజమూరులో పిడుగు

వింజమూరు, అక్టోబరు 27 : మా ప్రాంతములో 16 తేదినుండి షుమారు 20 పదునైన వర్షం కురిసింది. 20 తేది రాత్రి దాసరి వెంకటయ్య యింటిమీద పిడుగుపడి షుమారు వెయ్యిరూపాయలు ఖరీదుచేసే రెండు ఎద్దులు చనిపోయినవి. ఈ వర్షం పైర్లకు చాల మేలు. ఈ ప్రాంతంములోని చెరువులన్నీ నిండినవి. ఎచ్చటా చెరువులు తెగలేదు. మెట్ట ఆరికపైర్లు మంచి పంటనిచ్చే సూచనలున్నవి.

ధాన్యం ధర తూము రూ 25 ల నుండి రూ 16 లకు తగ్గింది. ఇంకా తగ్గేసూచనలున్నవి.

—గణపం కృష్ణారెడ్డి
పంచాయితీ అధ్యక్షుడు

• • •

1 తేదినుండి 27 వరకు 20 పదునైనపైగా వర్షం కురిసిందని, యిది పైర్లకు చాల వుపయోగకరమని, చెరువులకు గండ్లుకు ఎలాంటినష్టం లేదని వుదయగిరినుండి శ్రీ వల్లెకొండ ఓబయ్య గారు తెలియజేస్తున్నారు.

వివిధ తాలూకాల పరిస్థితులు

కందుకూరు తాలూకాలో సస్యానుకూలం: రోడ్లకు నష్టం

16 తేదినుండి 28 వరకు 13 పదునైన వర్షం కురిసింది. ఇప్పటివరకు కురిసినవర్షము పైర్లకు వుపయోగకరంగా వుంటుంది. ఇక వర్షమొస్తే అన్నివిధాల నష్టం కలుగును. చెరువులన్నీ నిండినవి. కొన్నిచెరువులు కొద్దిగా తెగినా వెంటనే బాగుచేయబడినవి. దాదాపు అన్నిరోడ్లు చెడిపోయినవి. కొండపిరోడ్డు ఇప్పట్లో బాగుపడునట్లులేదు. పామూరురోడ్డున వారంరోజుల నుండి బస్సులు నడచుటలేదు.

—మిట్టపల్లి రాధాకృష్ణయ్య.

• • •

టంగుటూరు - కొండపిరోడ్డు

ఇటీవల వర్షాలవల్ల, మనిపడి వరదలవల్ల రోడ్డు గండ్లుపడి చాల దుస్థితిలోవున్నవి. ఈ రోడ్డు 14 మైళ్ళ పొడవులో మైలుకొక గండి మొత్తంమీద 14 గండ్లున్నవి. ఈరోడ్డున 6 బస్సులు నడుస్తున్నవి. పాగాకు వుత్పత్తివల్ల నిరంతరం బండ్లు, లారీలతో యీరోడ్డు చాల ప్రాముఖ్యత వహించింది. అందువల్ల దీనిని 'మార్కెటింగురోడ్డు' అనికూడా అంటారు. ఇంత ముఖ్యమైన రోడ్డు 1953-54 కు మెయింటెనెన్సు గ్రాంటుకూడాలేదు. ఈ వర్షాలతో అనేకచోట్ల-ముఖ్యంగా 5 వ మైలులో రోడ్డు పూర్తిగా కొట్టుకొనిపోయి, రాకపోకలు నిల్చిపోయినవి. జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు, డివిజనలు యింజనీరుగారలు శ్రద్ధవహించి వెంటనే యీరోడ్డును పరిస్థితికి తేగోరెద.

—పట్టాభి.

గూడూరులో రెండు చెరువులు తెగాయి

గూడూరులో కురిసిన వర్షం వివరాలు—

21 తేది	1, 80 అం.
22 ,,	7. 15 ,,
25 ,,	1. 46 ,,
26 ,,	0. 10 ,,
మొత్తం	10. 51 ,,

22 రాత్రి గూడూరు మర్రిపల్లి మధుగుట్ట మూడుచోట్ల తెగినది. కందుచోట్ల 200 అడుగులు, మూడవచోట 100 అడుగుల వెడల్పున తెగినది. గూడూరును వెల్లువచుట్టు ముట్టినది. పల్లములోవున్న 150 యిళ్లు నీటమునిగిపోయినవి. పైర్లుకూడా నీటక్రిందనే వున్నవి. 250 ఎకరాలలో యిసుక పెట్టినది. యిప్పటికి 500

● కొరవ 12 పేజీలో

రాపూరుతాలూకాలో 30 చెరువులకు గండ్లు

తాలూకాలో శాసనసభ్యుడు శ్రీ దశరథ రామయ్య పర్యటన: అధికార్లకు నివేదిక

ఈ నెల 21 వ తేదిన కురిసిన అంధవృష్టివల్ల రాపూరుతాలూకాలోని 30 చెరువులకు గండ్లు పడి ప్రజలకు విపరీతమైననష్టము సంభవించినది, నష్టపడిన ప్రాంతాలలో స్థానిక శాసనసభ్యుడు శ్రీ దంతీమూడి దశరథరామయ్యగారు యీనెల 24, 25, 26 తేదులలో పర్యటించి ప్రజల కష్టనిష్ఠూరములను విచారించి వివరములను ప్రభుత్వమునకు అందజేసి తక్షణసహాయము చేయవలసిన అవశ్యకతను వారు ప్రభుత్వదృష్టికి తెస్తూ యీ క్రింది మెమోరాండమును జిల్లాకలెక్టరుగారికి సమర్పించినారు.

తిరాయిపాలెం, రావిగుంటపల్లి, వావిలేరు, బొజ్జవపల్లి, క్రిష్ణారెడ్డిపల్లి, చీకవోలు, గిద్దలూరు, అక్కమాంబాపురం, అనంతమడుగు, లింగసముద్రం, గరిమనపెంట, తెగచెర్ల, చింతలాత్మకూరు, పూటుకూరు, నందివాయు, చిత్తలూరు, యుదనపర్తి, తినగోపవరం, గాలిపాలెం, అంకుపల్లి, తానంచెర్ల, ఏపినాపి, గిలకపాడు, సైదారాపల్లి, మద్దమళ్ళ, కుల్రాంపాటిపాలెం, మద్దూరుపల్లి, గోనుపల్లి, తూమాయు గ్రామముల చెరువులన్నిటికీ గండ్లుపడి ఆయుకట్టు భూమి అంతయు మేటలువేసి సేద్యమునకుగూడ పనికి రాకుండా పోయినది. సైదాపురం నుండి రాపూరుకుపోవురోడ్డు, రాపూరునుండి వెల్లూరుకుపోవురోడ్డు, పొదలకూరునుండి సైదాపురం వరకువచ్చురోడ్డు గండ్లుపడి పూర్తిగా చెడిపోయినవి. యీ నెల 23 వ తేదీనుండి బస్సు సర్వీసులు ఆగిపోయివున్నవి. ప్రజలు ఒకచోటనుంచి మరొకచోటికి వెళ్ళుటకు వీలుగాక ఒకరి స్థితి ఒకరు తెలుసుకొనలేక మిక్కిలి కష్టములు పొందుతున్నారు. చీకవోలుప్రాంతంలో కొన్ని గొర్రెలు వెల్లువలపాలైనవి. పొలూరు, అనంతమడుగు వగైరా వెంకటగిరి ఏటివొడ్డు గ్రామములలో పండించి కోసి కుప్పలువేసిన సజ్జ కొట్టుకుపోయి, అక్కడి ప్రజలకు షుమారు 50, 60 పుట్లు ధాన్య నష్టముకల్గినది. యీ విషయములన్నియు 26 వ తేది రాత్రి రాపూరు తహశీల్దారు గారిని కలుసుకొని వారితో చర్చించి అవుసర సహాయాన్ని చేయవలసినదిగా కోరియున్నాను.

రాపూరుతాలూకాపూర్తిగా మెట్టప్రాంతం. బహుప్రాంతం జొన్నపైరుకు పనికిరానిభూమి. యిక్కడి రైతులు సైతము యిరిగేషనుమీదను, తోటసేద్యముమీదను ఎక్కువగా ఆధారపడియున్నారు. చెరువులన్నియు గండ్లుపడిపోవుటచేతను, భూములు మేటలువేసినకారణమువల్లను ముందు పైరులు పెట్టుటకుగూడ వుపాధ్యయము కానట్లుగా కనబడుచున్నది. ప్రభుత్వం యీ విషయములన్నియు సంపూర్ణముగా విచారించి వెంటనే చెరువుల మరమ్మతు చేయించుట, రైతులకు కావలసిన అప్పులుయిప్పించుట చేయించగోరుచున్నాను. యీ విషయములలో యేమాత్రం ఆలస్యంగాని, వుదాసీనతగాని ప్రభుత్వం చూపించినయెడల యీ తాలూకాలో దారుణమైన పరిస్థితులువేర్పడి ఆహారకొరతతోపాటు పశువులకు, ప్రజలకు నీటికొరతకూడ ఏర్పడగలదు.

ఈ తాలూకాలో గత ఆరేండ్లుగా సరియైన వర్షములులేకపోవుటచే పంటలుపోయి, రైతులు చెప్పటకు అలవిగాని కష్టములకు గురిఅయినారు. యిచ్చటి సైనరు యిరిగేషను చెరువులకు సరియైన మరమ్మతులు వగైరాలుచేయక ప్రభుత్వం అశ్రద్ధచూపుటవల్ల ప్రజలకు యిటువంటి కష్టములు కల్గినవని నేను నమ్ముచున్నాను. యీ తాలూకానుండి ప్రభుత్వ బొక్కసమునకు హెచ్చుగా పరిశ్రమనిమీదను, అడవులమీదను అమిత ఆదాయము వచ్చుచున్నను, యిచ్చటి రైతుకూలీల కష్టములను నిర్మూలించుటకు ప్రభుత్వం ఎటువంటి శ్రద్ధాశక్తులు చూపించియుండలేదు. 1952 లో నెలలోవచ్చిన అకాలవర్షములతో యీ తాలూకాలోని కొన్ని చెరువులు గండ్లుపడి నేటివరకు మరమ్మతు చేయకుండా వున్నవి. అప్పట్లోనే ప్రజలు పొందిన పశునష్టం అపారం. యీవిషయములన్నియు మద్రాసు ప్రభుత్వపు దృష్టికి అనేకసార్లు తేబడియున్నను. ప్రభుత్వం ఏమాత్రం ప్రజాసౌకర్యముల నిమిత్తం శ్రద్ధచూపకపోవడం కోచనీయం. తరాదితరిగి సరియైనవర్షములులేక, పంటలులేక కొంగయూపిరితో జీవయాత్ర గడుపుచున్న ప్రజానీకము వరద మొలికేసిన్కూడా తాకిడికాయుకపడినట్లు, యిప్పుడు విపరీతమైన వర్షములు కురియుట, చెరువులన్నియు గండ్లుపడిపోవుట సంభవించినవి. గాన యీ తాలూకా పరిస్థితిని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి పరిష్కారమార్గములను అతిశీఘ్రముగా చేయించగోరుచున్నాను.

జమీన్‌రైతు

30—10—1953 ॥ శుక్రవారం
శ్రీ విజయ ఆశ్వీజ బహుళ అష్టమి

హైకమాండు తీర్పు

హైదరాబాద్ మంత్రులపై కొందరు శాసన సభ్యులు తెచ్చిన ఆరోపణలు నిరాధారమైన వని కాంగ్రెస్ హైకమాండు తీర్పుయిచ్చింది. హైదరాబాద్ శాసనసభలో కాంగ్రెసుపార్టీ వ్యవహారాలుచూస్తే, 1948 తర్వాత మనరాష్ట్ర రాజకీయాలు జ్ఞప్తికి వస్తున్నవి. ప్రకాశం గారిని ప్రధానిత్వంనుండి దింపిన తర్వాత, ఆయన కొందరు మంత్రులపై ఆరోపణలు గావించడం, వాటిని విచారించి హైకమాండు తీర్పు యివ్వడం, దానిని ప్రకాశంపంతులు ధిక్కరించి, శాసనసభలో విచారణకు పెట్టడం, ఆ తర్వాత పరిణామాలు మనకు తెలిసేఉన్నాయి.

హైదరాబాద్ మంత్రులపై ఆరోపణలు గావించుటకుగూడా యిలాంటి పరిస్థితే కలిగింది. కొందరు వ్యక్తులను మంత్రివర్గంనుండి తొలగించడంతో, వారు ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావుగారికి వ్యతిరేకులయ్యారు. అప్పటినుండి శాసనసభలో ఒకముఠాను కట్టుకుని, మంత్రివర్గానికి అడుగడుగునా అడ్డుపడుతూ, క్రమశిక్షణకు భంగకరంగా వ్యవహరిస్తున్నారు.

పార్టీలో అభిప్రాయ భేదాలుండవచ్చు. అది వ్యక్తుల మధ్యకంటేగూడా, సమస్యలమీద, విధానాలమీద భేదాలేర్పడడం సహజం. అటువంటప్పుడు వాటిని పార్టీలో చర్చించి, మెజారిటీ నిర్ణయాని కనుగుణంగా నడచుకోడం ధర్మం. పార్టీలోతమమాటనెగ్గకుంటే, మంత్రివర్గం అక్రమంగా వ్యవహరిస్తే, దానిని హైకమాండుకు నివేదించుకొని, పరిష్కారానికి ప్రయత్నించవచ్చు. కాని విధానాలమీదగాకుండా కేవలం అధికారంకొరకు వ్యక్తులమధ్యవిభేదాలతో పార్టీప్రతిష్ఠకు, క్రమశిక్షణకు భంగకరంగావ్యవహరిస్తే,అలాటివారిపై కఠినంగా చర్యజరపకుంటే, యిలాంటి క్లిష్ట పరిస్థితే అన్నిరాష్ట్రాలలో తలెత్తి పార్టీ పతనానికి దారితీస్తుంది. ఇలాంటి విషయాల్లో హైకమాండు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించవలసి వుంటుంది.

హైదరాబాద్ వ్యవహారాల్లో అగ్రనాయకులు ఒక తీర్పుయిచ్చారు. దానికి కట్టుబడడం యిరుపక్షాల కర్తవ్యం. ఇకముందు విభేదాలు మాని, పరస్పరం సహకరించుకొని, పార్టీకి బలాన్ని చేకూర్చడం హైదరాబాద్ కాంగ్రెసు శాసనసభ్యుల ధర్మమైయున్నది. పాతవిభేదాలకే ప్రాధాన్యతయిస్తే, తమకు ఏవిధంగానూ లాభించకపోగా, రాష్ట్రాన్ని కల్లోలం పాలు గావించినవారవుతారనేది తిరుగుబాటుదార్లు గుర్తించవలెను.

నెల్లూరుజిల్లా లోక్‌పార్టీ కార్యవర్గ సమావేశం

నెల్లూరు జిల్లా కృషీకార్ లోక్ పార్టీ కార్యవర్గ సమావేశం 8-11-53 తేదీ వుదయం 9 గంటలకు నెల్లూరు జమీన్ రైతు కార్యాలయ భవనంలో జరుగునని, జిల్లా మహాసభ, జిల్లాలో రంగాగారి సంచార కార్యక్రమం వగైరా ముఖ్యవిషయాలు చర్చింపబడునని, కార్యవర్గ సభ్యులు, ప్రత్యేకాహ్వానితులు తప్పక హాజరుకావాలని కార్యదర్శి శ్రీ రావిపాటి మహానంద తెలియజేస్తున్నారు.

ఆంధ్రభాపతరంగాలు

(మొదటిపేజీకొరవ)

రాజధాని పునఃపరిశీలనావకాశం కల్పించి, సభ్యులకు స్వేచ్ఛనుయిస్తే మంత్రివర్గంతో సహకరించడానికిగాని, మంత్రివర్గంలో లోక్‌పార్టీగూడా చేరడానికిగాని, ఎలాంటి అభ్యంతరమూ వుండబోదని మనం వూహించుకోవచ్చునేమో! ఇది కేవలం పత్రికలపైవస్తున్న వార్తలపైచేస్తున్న వూహాగానమేగాని, అన్యంగాదు.

లోక్‌పార్టీధోరణి యిట్లావుండగా, మంత్రివర్గవిధానం ఏవిధంగావుండేది మనకు తెలియదు. కాని మంత్రివర్గంలో లోక్‌పార్టీని చేర్చుకోవని తిప్పాను సంజీవరెడ్డి ప్రభృతులు గుర్తించినట్లున్నది. మంత్రివర్గానికి, స్థిరంగా పనిచేసే మెజారిటీ సరేలేదు, కనీసం నిలబడే బలంగూడా లోపమునేది వారు యీనాడు తెలుసుకున్నట్లున్నది. ఏమాత్రం బలంలేకుండా 13 మందిగల లోక్‌పార్టీని త్రోసివేసి, మంత్రివర్గాన్నేర్పరచే సాహసం పిరికెట్లావచ్చింది అంటే, అది యితరులు కల్పించిన ఆశోహే గాని, వేరుగాదని తెలుస్తున్నది.

లోక్‌పార్టీని మంత్రివర్గంలోకి చేర్చుకొంటే, ఆపార్టీ రూపుమాపుక్రియలు లేకుండాపోతుందని, అందులోనివారంతా మంత్రివర్గాన్ని బలపరుస్తారనే పొరపాటభిప్రాయం ఒకటి కాంగ్రెస్‌నాయకులకు కలిగింది. తిమ్మారెడ్డి గారు తనతోగూడా ఆరేడుమంది సభ్యులొస్తారని లిఖితపూర్వకంగానే హామీ యిచ్చినట్లుంది. వీటన్నిటి ఆధారంతో లోక్‌పార్టీ కలిసివచ్చినా రాకపోయినా నిశ్చింతగా మంత్రివర్గాన్ని నడపవచ్చునని వూహించారు. కాని తిమ్మారెడ్డిగారితోగూడా వస్తారని ఆశించిన వారు రాలేదు. పతనమైపోతుందన్న లోక్‌పార్టీలో సంఘటన శక్తి అధికమైంది. దీనితో పొరపాటును గుర్తించి, తిరుగ వారినాహ్వానించుటకు సమకట్టారు. ఇప్పటికైనా పొరపాటును తెలుసుకున్నందుకు వారినభినందించవలసివున్నది.

రెండు పార్టీల దృక్పథాలు యీనాడు ఈ విధంగావున్నాయి. రెండు పార్టీల సహకారానికి అడ్డంకుగా వున్న రాజధాని ప్రశ్న ఎట్లా పరిష్కారమౌతుందనేది చూడవలసివున్నది. కమ్యూనిస్టులు, లోక్‌పార్టీవారేగాక, కాంగ్రెసు సభ్యులలో పెక్కుమందికూడా రాజధాని విషయంలో కాంగ్రెసుపార్టీ ధోరణిని వ్యతిరేకిస్తున్నారు. పార్టీ నాయకుడు సంజీవరెడ్డిగారుమాత్రం దీనిని ప్రతిఘటించగలమని ప్రకటించారు. అందువల్ల కర్నూలునే బలపరచవలసిందిగా పార్టీ సభ్యులకు ఆదేశాన్ని యివ్వవచ్చు. అలాంటప్పుడు కర్నూలును తీవ్రంగా ప్రతిఘటించే కొందరు సభ్యుల ధోరణి ఏవిధముగా వుంటుందా అనేది ముందుగా చెప్పలేము. ఈ విషయం రేపు 3 తేది జరిగే పార్టీ సమావేశంలో చర్చకు వస్తే ఏమి నిర్ణయం జరుగుతుందో చూడవలసివుంది. 1 తేది జరిగే కార్యవర్గసమావేశంలోగూడా దీనిపై చర్చ వుండవచ్చు.

ఇప్పటికి మనకు తెలుస్తున్నదాన్నిబట్టి, కాంగ్రెసుపార్టీనుండి ఓటుచేసేవారిని మినహాయిస్తే, కర్నూలును వ్యతిరేకించేవారిసంఖ్య 68 వున్నట్లు తెలుస్తున్నది. ఇందులో తగ్గదమ వుండదేమో! కాంగ్రెసుపార్టీవారందరూ పార్టీ ఆజ్ఞను వుల్లంఘింపరని ఎట్లా అనుకోగలం. సమయానికి గైర్‌హాజరైనా చిక్కేగదా!

అందువల్ల రాజధాని సమస్యను మంత్రివర్గం ముడిపెట్టుకోకుంటే వుత్తమంగా వుంటుంది. ఆ సమస్యను ముడిపెట్టుకోవలసిన అవసరంగూడాలేదు. ఇప్పుడు యీ విషయంలో స్వేచ్ఛనిస్తే, లోక్‌పార్టీగూడా మంత్రివర్గంతో సహకరించే అవకాశాలుగూడా వుంటాయేమో!

ఈ రాజధాని సమస్య విషయంలో మరొక సూచన రాజకీయవర్గాలలో ప్రచారమవుతున్నట్టు తెలుస్తున్నది. రెండు మూడు సంవత్సరాలు కర్నూలు రాజధానిగా అంగీకరించి, యీలోగా హైదరాబాద్ రాకుంటే, మరొక చోటుకు రాజధానిని మార్చుకోవాలనే ఒడంబడిక ఒకటి చేసుకొని, సహకరించుకోవాలనేదే ఆ సూచన.

కాని ప్రజలను మభ్యపెట్టుటకు మద్రాసు నగరంపై ప్రచారంచేసినట్లుగాకే, హైదరాబాద్‌పై మనవారు దృష్టిని కేంద్రీకరింపజేస్తున్నారు. ప్రజల సానుభూతిని పొందాలనే దురాలోచనతప్ప, హైదరాబాద్ విశాలాంధ్రకు రాజధాని కావాలని హృదయపూర్వకముగా ఎవ్వరికీ లేదని స్పష్టంగా తెలుస్తున్నది. కడకు కమ్యూనిస్టులుగూడా హైదరాబాద్‌పై పట్టింపుచూపడంలేదు. మద్రాసే రావపుకు, యిప్పటివరకు మనకెలాటి సంబంధములేని హైదరాబాద్‌నగరం వస్తుందని నమ్మకపెట్టుకొనేది వెంటటి సందేహం. కేంద్రప్రభుత్వం నైజాముకిచ్చిన వాగ్దానాలు, హైదరాబాదు విషయంలో ప్రధాని నెహ్రూ వైఖరి - వీటినిబట్టి హైదరాబాదుపై ఆశపెట్టుకోడానికి వీలులేదని అందరూ అభిప్రాయపడుతున్నారు. కావున హైదరాబాదు ప్రశ్న యిప్పుడు తీసుకురావడం నిరుపయోగమేమో!

హైదరాబాదునకోరే కాంగ్రెస్ పార్టీ వారుగూడా, యీనాడు గాకపోయినా మూడు నాలుగేళ్లు తర్వాతైనా కర్నూలునుండి రాజధానిని మార్చాలనేది అంగీకరిస్తున్నారుగదా! హైదరాబాద్ ప్రశ్న అందరూ వదలుకున్నపుడు, కొన్నాళ్లకుమాత్రం దానికి అంగీకరించి, శాశ్వత రాజధాని విషయం నిర్ణయం చేయడానికి అవకాశమివ్వవచ్చుగదా! యిది ప్రధాని నెహ్రూ, హోంమంత్రి కట్జూగారలు చేసిన వాగ్దానాలకు అనుగుణంగానే వుంటుందిగాని, విరుద్ధంగా వుండదు.

రాజధాని మార్పుకు మంత్రివర్గపార్టీ పూనుకోకపోయినా, కనీసం సభ్యులకు స్వేచ్ఛనిచ్చి, మంత్రివర్గానికి సంబంధంలేకుండా చేసుకోడం అవసరం.

స్వర్గీయ బలరామయ్య

(మొదటిపేజీ కొరవ)

వీరు నెల్లూరు వాస్తవ్యులు. మద్రాసులో ఆప్తమిత్రులు. వీరిమరణం తెలుగు చిత్రసీమకు తీరని లోటు.

వీరి అకాలమరణానికి వారి కుటుంబానికి, వారి ఆప్త బంధుమిత్రవర్గానికి మాసానుభూతిని తెలియజేస్తున్నాము. భగవంతుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించుగాక!

కనకమ్మగారి సంతాపం

ప్రతిభావంతుడు, ఉపకారియగు శ్రీ ఘంటసాల బలరామయ్యగారి హఠాన్మరణ వార్త మమ్ముల దుఃఖములో ముంచివేసి బలరామయ్యగారు శాశ్వత ప్రతిరూపంగా శ్రీ కస్తూరీదేవి విద్యాలయ హాస్టలు బిల్డింగులో తన పేర ఒక గదిని నిర్మించియుచ్చినారు. తనకుమార్తె స్వర్గీయ ఐవిలేలు పేరుతో విద్యాలయములో చదువు పేద బాలికలకు ప్రతిసంవత్సరం రు 116 లు ఇవ్వ సహాయపడుచుండినారు. దీనికి శాశ్వతనిధిని గూడ ఏర్పరచాలనుకుంటుండినారు. అట్టి ఉపకారి హఠాత్తుగా మరణించినందుకు ఆయన కుటుంబానికి మా గాఢ సంతాపాన్ని తెలుపుచున్నాము. —పొణకా కనకమ్మ.

హార్సిలె కొండ

(మొదటిపేజీ కొరవ)

మొన్నటి కరువురోజుల్లో కరువుపనుల క్రింద హజ్మడీ పర్యవేక్షణలో రోడ్డు అనబడే ఒక కాలిబాటను వేశారు. ఇప్పుడు దాన్ని సరియయిన తారురోడ్డు చేయవలసిందని ప్రభుత్వపు హుకుం. ఇప్పటికి వుండేకట్టడాలు బాగుచేయడం, యింకాకొన్ని క్రొత్తవి, సుమారు 600 జనాభాకు సరిపోయేట్టు నిర్మించడం. విద్యుచ్ఛక్తి కొండమీదికి తీసుకపోవడం, తారురోడ్డు వేయడం వీటిమీద ఎంత ఖర్చవుతుందో ప్రాథమిక అంచనాలు జరూరుగా తయారు చేయుమని ప్రభుత్వపు ఉత్తరువు ప్రకారం పి. డబ్ల్యు. డి. ఎలక్ట్రిసిటి,ఫారెస్టుడిపార్టుమెంటులుపని మొదలు పెట్టాయి. ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు 2½ లక్షలు ఎస్టిమేటు తయారు చేసి పంపించిందని నమ్మకంగా తెలుస్తున్నది. తే 20 ది రాయలసీమ ఎలక్ట్రిసిటి సిస్టము సూపరెంటెండింగు ఇంజనీరు, నెల్లూరు డివిషనలు ఇంజనీరు యీ ప్రదేశాన్ని తనిఖీచేసి వచ్చారు. వచ్చే వేసవికాలానికే పనులన్నీ పూర్తిచేయబోతున్నారట. —మా. ప్ర. వి.

కలెక్టరు వివరణ

(ఆఖరుపేజీ కొరవ)

తడకలూరు చెరువు, దగదర్తి చిన్నచెరువు, తడకలూరు పెదచెరువు.

పొదిలితాలూకా

కొండాయపాలెం, చిమట, లింగప్పచెరువు, నిమ్మాపురం, కాకర్ల రెండు చెరువులు, తన్నూరు, దొల్లూరు, తలమళ్ళ, లక్ష్మీపురం.

కావలితాలూకా

కొత్తటూరు. మునుమూరు, కాటావారి పాడు, నాగిరెడ్డిపాలెం, ఎర్రచెరువు.

సూళ్లూరుపేటతాలూకా

నెర్రవాలుడ, ఉగ్గుమూడి, శ్రీధనపల్లి, మేనకూరు, నూకలపాలెం, వుల్లేటిచెరువులు.

దర్శితాలూకా

నాయుడుపాలెం, బొద్దుమూరపాడు, పాతకమూరు, బత్తులవరం చెరువులు.

ఉదయగిరితాలూకా

గడ్డంవారిపల్లె, భీమవరం, వడమటినాయుడుపల్లె చెరువులు.

గూడూరుతాలూకా

ఆకేపుడుగు, రామిరెడ్డిపాలెం వగైరా 5 పి. డబ్ల్యు. డి. చెరువులు; మంగెలపూరు, మేనకూరు, కొడిచర్ల, వెంకోడు, కందుమూరు.

ఇందులో వెంకోడుచెరువుకు 4 నోట్లగండ్లు పడినవని, పదికేల రూపాయలకుపైగా నష్టమయుంటుందని తెలుస్తున్నది.

రాపూరుతాలూకా

రాపూరుతాలూకాలో తెగిపోయిన చెర్వుల వివరం శాసనసభ్యులు శ్రీ దశరథరామయ్యగారి ప్రకటనలోవుంది వారి ప్రకటనను యికే సంచికలో తెలుగోహోట ప్రకటించివున్నాము.

నెల్లూరు ముచ్చట్లు

• విమర్శకుడు •

మోచర్లవారి శకుంతల

24 వ తేది సాయంత్రం ప్రసన్న మధురకవి శ్రీ మోచర్ల రామకృష్ణయ్యగారిచే ఆంధ్రీకరింపబడిన శకుంతల నాటకాన్ని ప్రదర్శించిరి. పురప్రముఖులను, జిల్లా కలెక్టరు, జిల్లా జడ్జి గారలున్ను విచ్చేసిరి. నాటకాంతరమున జిల్లా జడ్జి బి. సి. హెచ్. నారాయణమూర్తిగారు మాట్లాడుతూ శ్రీ శాస్త్రిగారి శాకుంతల ప్రదర్శనమును తాను మద్రాసులో 30 ఏండ్ల నాడు చూచియుంటిననిరి. దుష్యంతపాత్రధారణమున ఎడవల్లి చక్కగ నటించి పేరుపొందిరనిరి. శాస్త్రిగారి కీర్తి తద్రచనతో విస్తరిల్లెననియు అట్లే యీ కవిగారును కీర్తిశాలులగుదురనియు నుడివిరి.

దుష్యంత పాత్రధారి శాకురాజగడ్డ సంగీతంలో ఆంధ్రభాషాభిమాన సమాజము నుష్టిపిత్తికి తెచ్చిరి. శకుంతల పాత్రధారి సూర్యరత్నకుమారి యితర నాటకములలోని స్త్రీ పాత్రలకన్న రాణించినది. కణ్వమహర్షిగా శ్రీనివాసరావుగారు పాత్రోచిత సంగీతమునకు లోటులేకుండా నటించిరి. వైఖానసమహర్షి అభినవ యమధర్మరాజ—ఆకిలి పల్లి భాష్యకారావు సహజగంభీరత తగ్గలేదు. జాలరి పాత్ర వెంకటదలంగారికవల అతిగా వుండక పోతే పాతుర జనం మెచ్చుకోవాలనేమో. ఇక తక్కిన వారంతా గూడా వారివారి సమర్థతలేక నటించిరి. మొత్తంమీద యీ ప్రదర్శనం సంగీతానికే ప్రాముఖ్యమిచ్చినది. శాస్త్రులక దొరకాడు మోచర్లవారుగూడ నటులకు "నాటకములు తన్నిగమంబు" గరపుదురుగాక!

• • •

సవరణ:- గతవారం శకుంతల నాటకం వివరణం ప్రకటించడంలో 'ఆంధ్రసభవారి' అని ప్రకటించబడిందని దానికి ఆంధ్రసభ అధ్యక్షంగాదని, అది పి. వి. కృష్ణయ్య, ఆయన మిత్రుల శక్తిగత పర్యవేక్షణని 'ఆంధ్ర సభ కార్యదర్శిగారు తెలియజేస్తున్నారు. యీ చిన్న సవరణను పాఠకులు గమనించవలెను.

• • •

గృహప్రవేశము

మన కస్తూరిదేవి విద్యాలయ ప్రధానోపాధ్యాయిని కుమారి హేమలతమ్మగారు మున్సిటగా చిన్నయిల్లు కట్టుకొని గత 18 తేది గృహ ప్రవేశ మహోత్సవము గావించెను. పెద్దలెల్లరు ఆశీర్వదించిరి. విద్యాలయ తెలుగు ఉపపండితుడు వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రులుగారు యీ క్రింది పద్యముతో ఆశీర్వదించిరి.

సమరమున పస్యజాలముల
　　　క్యాయులకై వెలసిల్లుచుండెడిదా
క్రిపమునరిపారిరై కులయు
　　　త్రైలజ మారుతముల్లసిల్లెడిదా
క్రిమము నతిరమించదాదు
　　　కమిత లోకమ వెంపుడెందెడిదా
అమరిన సాత్విగేహముగ
　　　హాయిగ హేమలతాంబ చేరగాక.

• • •

పెద్దాసుపత్రి

ఇన్నిరోజులకైనా కొత్త జిల్లాడాక్టరుగారు నియమించబడేదు. ఆసుపత్రినిచూస్తే పాడుపడ్డ యింటివలె బావురుమంటున్నది.

ఒక్క వాసుమంతరావు దీపం మినుకు మినుకుమని కనుపడుతున్నదికేంటి.

• • •

40 వేల దాన తిరస్కృతి

3 కేల లక్ష ఖర్చుపెట్టి క్షయాసుపత్రికట్టితే యింతా 18 పడకలు మాత్రమే యేర్పడినవి. అందులో పదిపడకలు పోలీసులకే సరిపోతున్నవి. వందలసంఖ్యనుండి వేలసంఖ్యకు పెరిగిపోతున్న క్షయరోగులుగల యీ నెల్లూరులో రిజాక్ 8 పడకలు వుంచేరేం, ఏకపోతేయేం!

ఈ ఘోరంచూచి ఇకరొక 40 పడకలకు వసతి కలిగేటట్లునూ, ఆను కట్టడానికి 40 వేలు ధర్మంగా యిస్తానని శ్రీ తిక్కవరపు రామిరెడ్డి గారు ఆఫర్ చేస్తే దీనిపోషణకుగూడ 40 వేలు యిస్తేనే మేము తీసికుంటామన్నదట మద్రాసు ప్రభుత్వం. "పుణ్యానికి పుట్టెడాల్లిస్తే పిచ్చుకుంచమని పారబోసా"డన్నట్లున్నది యీ తిరస్కృతి.

ఆంధ్ర ప్రభుత్వమైనా యీ దానాన్ని వందనములతో స్వీకరించి ఉపకరించుగాక!

• • •

ద్వారం కచ్చేరి

విశ్వవిఖ్యాతిని గడించిన సంగీత కళాప్రపూర్ణ ద్వారం వెంకటస్వామినాయుడుగారి ఫిడేలుకచ్చేరి వచ్చింది. 8 తేది నెల్లూరు పురమందిరాన గోదావరి వరదబాధితుల సహాయార్థంజరుగుతుంది. అధికారులు టిక్కెట్లమ్ముతున్నారు. ఎల్లరూకొని ఉపకారార్థం సహాయపడుదురుగాక!

ఇందులో కలెక్టరుగారికి మా సూచనేమిటంటే నెల్లూరు వరదబాధితులకుగూడ యీ మొత్తములోనుంచి కొంత ఖర్చుపెట్ట వలసినదిగా మా కోరిక. అవసరమైతే ప్రభుత్వానుమతి తీసికోండి. సూడూరు దీవి ఇకాలో నివాసములు పోగొట్టుకున్న వారికిన్ని సన్నజీవాలు మున్నగు పశుసంపదని గోల్పోయినవారికిన్ని యితరపోట్ల చెరువులు తెగిపోయి బాధఅనుభవించేవారికిన్ని సహాయపడవలెను.

కస్తూరిదేవి విద్యాలయ సహాయార్థమున్ను, హరిజనబాలికహాస్టలు సహాయార్థమున్ను నాటకముల టిక్కెట్లుఅమ్మకంలో అధికారులు సహాయపడ్డందుకు కొందరాక్షేపించినారు. అట్టివారే దీన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇవి రెండూ ప్రజాకార్యాలైనపుడు వాటికెందుకు ఆక్షేపించవలెనో యీనాడివి విశిష్టంచుకుంటే బాగుంటుంది. అధికారులతోడ్పాటులేక ప్రజలలో టిక్కెట్లుఅమ్మకేము. కార్య అవసరాన్నిబట్టి గాక టిక్కెట్లమ్మే అధికారి మొగమాటాన్ని బట్టే మనవారు కొంటున్నారు. ప్రజలలో ఆ విశ్వాసం కలిగేంతవరకు మంచికార్యాలకు అధికారుల తోడ్పాటు తప్పుగాదు.

వెనక గుంటూరు కలెక్టరు భాస్కరరావు నాయుడుగారు లక్షరూపాయలుదండి హాస్టలు నిర్మించిపోయినాడు. ఆ దంత ఉపకారమో ఆలోచించండి. అధికార్లకు లేనిచోంటా చూడండి. అంతేగాని మంచికార్యాలకు సహాయపడకుండని అడ్డుపడకుడు.

• • •

మహానారాయణ యాగము

నెల్లూరు రామజోసిధిలోయుండు శ్రీ శంకర మఠమునందు 15—11—1953 తేది (ఆదివారం) మొదలు శ్రీ మహానారాయణయాగము బ్రా॥శ్రీ నిమ్మగడ్డ వెంకటేశ్వరసిద్ధాంతిగారి యాజమాన్యమున లోకకళ్యాణార్థము జరుపబడును. గాన ఆస్తికమహాశయులెల్లరును తోడ్పడవలెను.

పెళ్ళిళ్ల పురాణం

మోపూరు లేటు దశరథరామిరెడ్డిగారి తమ్ముడు రామిరెడ్డిగారి తనయ చిరంజీవి సౌభాగ్యవతి సరళాదేవిని కావలి దొడ్ల రామాయణసేత్యాది గ్రంథకర్త, సిద్ధమునీ, ఆని పేరుగన్న శ్రీ దొడ్ల వెంకట్రామరెడ్డిగారి ఏకైక పుత్రులును కావలి కాలేజి నిర్వహణ నిపుణ్ను అగు శ్రీ రామచంద్రారెడ్డిబి. ఏ. గారికి 28 తేదిని మోపూరులో అధుత గృహమున అత్యంత వైభవముతో వివాహము జరిగినది. ఈ సందర్భమున 29 తేదిరాత్రిజరిగిన లలిత-పద్మినులనృత్యప్రదర్శనం వందితపామర జనరంజకమైనదివే. వరుని తేవుడుగూడ కరుణించి ఆనిపదుంతా చల్లని చూపుతో ఆశీర్వదించెను.

• • •

బచ్చు పాపయ్యశ్రేష్ఠిగారి అస్తమయం

నెల్లూరులో వెనక ప్రముఖుడుగా వుండిన స్వర్గీయ బచ్చు వెంకటసుబ్బయ్యగారి పుత్రులు రావుసాహెబ్ బచ్చు పాపయ్యశ్రేష్ఠిగారు 29—10—53 తేది ఉదయం మద్రాసు త్యాగరాయనగరులో స్వగృహమున తన 61 ఏట చనిపోయిరి. వీరు పెక్కుగ్రంథములు రచించి వున్నారు.

వీరు నెల్లూరు స్టోన్‌హౌస్ పేట గరల్సు హైస్కూలు ప్రక్కనవుండే షుమారు 30 వేల విలువ గల బచ్చువారి గార్డన్సు, దానిలోని కట్టడములతో సహా ప్రక్కనవున్న గరల్సుస్కూలు నిమిత్తం మున్సిపాలిటీకి ఏప్రిల్ నెలలో దానపత్రంవ్రాసి రిజిస్టరు చేసి ఇచ్చి స్వాధీనపరచినారు.

వీరి మరణ సంతాపసూచకంగా 29 తేది స్టోన్‌హౌస్ పేట మునిసిపల్ గరల్సుస్కూలును మూసివేసినారు.

• • •

జిల్లాలో కలరా

27—10—53 తో అంతమైనవారంలో:

తాలూకా	గ్రామాలు	తగిలిన వారు	చనిపోయినవారు
ఆత్మకూరు	3	10	5
గూడూరు	1	11	7
కావలి	1	5	3
కోవూరు	2	8	3
నెల్లూరు	2	17	6
ఉదయగిరి	1	2	1
మొత్తం.	10	53	25

మొత్తం 1931 మందికి సూదిమందు వేయబడింది.

• • •

టవున్‌కలరా

యీనెల 24 తేది నుండి 30 తేది వరకు ఆస్పత్రిలో చేర్పబడిన రోగులు 9 మంది ఇందులో నెల్లూరుటవున్‌వారు 6 గురు ఇందులో ఒక యాసాదిత్యక్తి చనిపోయినారు. యీ ఆరుగురిలో 5 సంవత్సరముల బిడ్డగూడ వున్నది.

• • •

వర్షము

23—10—53	0.09 అం.
26—10—53	1.10
29—10—53	0.90
మొత్తం	2.09 అం.

ఈ జిల్లాలో ఒక అంగుళము వర్షపాతంకు ఒకపదును అని వాడతారు ఉత్తరానికి ఒక అంగుళం కొంతకు రెండుదుక్కులని వాడతారు.

• • •

సోమశిల ప్రాజెక్టు సంఘ కార్యవర్గ సమావేశం

6-11-53 సాయంత్రం

పై కార్యవర్గ సమావేశము 6—11—53 సాయంత్రం 5 గంటలకు కో ఆపరేటివు బ్యాంకు భవనమున జరుగును. ఇందు సభ్యులను కో ఆప్టు చేసికొనుట, ఈ సంఘమువారు తయారుచేసిన అంగనిర్మాణమును (Constitution) ఆమోదించుట యింకా యితర ముఖ్యవిషయములు చర్చించబడును. ఇది ముఖ్యమైన సమావేశం గనుక సభ్యులు తప్పక విచ్చేయ వలెను.

ఇట్లు
బంగల్లా కోదండరామిరెడ్డి
కన్వీనరు

నీటిమట్టం

30 తేది పెన్నానదిలో నీరు	12.8 అ.
అంటే వారధిమీదపొరలుతుండే నీరు 2½	„
కలిగిరిచెరువు	20.35 „
నెల్లూరుచెరువు	16.0 „
సర్వేపల్లిచెరువు	9.4 „

• • •

సవరణలు

గత సంచికలో సూడూరు రైల్వేఉద్యోగి మీద ఫిర్యాదుచేసిన పాణకాచెంచు రెడ్డి దామరమడుగు వాస్తవ్యులుగారు. ప్రస్తుతం మనుబోలు వాస్తవ్యుడు.

• • •

గతవారం జమీన్‌రైతులో 'నెల్లూరు ముచ్చట్లు' శీర్షిక క్రింద సూడూరు మధుసూదన వార్తలో "దేవటివాక్యం 'ఈ రంగానికిచెందుట ఈ రూపేణా" అని చదువుకోవలెను.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 54 of 1941. E. P. 123 of 1953.

యీదర వెంకట్రావుపంతులు —డ్రి॥ వాది.
లక్ష్మీనరసింగ మాధవరావు (పురుష్) మధ్వరావు వగైరా } —ప్రతివాదులు.

ప్రతివాదుల తాలూకు యీక్రింద సమానైన పెద్యూలుదాఖలా ఆస్తిని 23—11—1953 తేదిన నెల్లూరు జిల్లా కోర్టువద్ద బహిరంగముగా యీలము వేయబడును.

షెడ్యూలు:-(1) నెల్లూరు రి. యి. నెల్లూరు సబ్ రి. లోచేరిన నెల్లూరుటవున్ ఆదాయసిధిలో వార్డు నెం 11 దు డోర్ నెం 151 దు పాత డోరు నెం 838 దు గల మిద్దెయిల్లు - కాలిస్థలము దీనికి హద్దులు:- [తూ] అయలూరు వెంకయ్య, ఆ గోపాలరావుగార్ల యిల్లు [ద] అయలూరు వెంకయ్య, ఆ గోపాలరావుగార్లదున్ను, యాగంటి వరసమ్మదున్ను గల వుమ్మడి కాలిస్థలం [ప] రాజవీధి [ఉ] పుదారి లక్ష్మీనరసయ్యగారి మిద్దెయిల్లు ఈహద్దులలో కట్టబడిన మిద్దెయిల్లు 15 అం॥, కాలిస్థలం షుమారు 8 అం॥ ఈ యింటికి అమర్చిన తలుపులు, ద్వారబంధములు, అడుగు స్థలం, పైకప్పు సామానులు, ఇందులోని బొంత రాతిబావి. అయలూరు వెంకయ్య, ఆ గోపాలరావు గార్లదున్ను, ఆదుమానందార్లదున్ను గల వుమ్మడి కాలిస్థలమునకు తూర్పు, దక్షిణపుకట్టు యీయింటికి సంబంధించిన పాయుఖానాదొడ్డి. క్రియం రు 5000/- లు.

(2) మత్తుకూరు సబ్ రి. లో చేరిన II వ బిట్టు సర్వేపల్లిగ్రామమజరా యిసుకపల్లిగ్రామములోని నెం 670 దు కట్టామాగాణి పర్వే నెం 1003 దు 4—94 స్లు క్రియం రు 4000/- లు.

—ఆర్. వి. గోపాలరావు
ప్రాసిక్యూషను అడ్వకేట్.

పల్లెటూళ్లు

పడమటి వీరాయపాళెం గోదావరినిధి-విజయనగరం ప్రేమ సమాజం సేవ-గూడూరు, ఏరూరురోడ్డు-కావలి వార్షికోత్సవం-దివి తాలూకా లోక్‌పార్టీ సమావేశం ప్రొద్దుటూరు బాలవినోదసంఘం-నగరి దొంగసారా-తెనాలి పంచాయితీ అధ్యక్షుల సమావేశం గ్రామాధికార్లకు శిక్షలు-విడుబ్రోలు సంతాపం-

గోదావరి నిధి సేకరణకు వీరాయపాళెం విద్యార్థుల కృషి

దర్శితాలూకా పడమటి వీరాయపాళెం హైస్కూలు విద్యార్థులు తూమాటి సుబ్బయ్య, రావిపాటి మదనమోహనరావు వగైరా 24 మంది విద్యార్థులు ఆ గ్రామంలోనేగాక, చుట్టు పట్ల గ్రామాలకుకూడా తిరిగి గోదావరి వరద బాధితుల సహాయార్థం ధన, ధాన్యములు - మొత్తం రూ 65 లు విలువగలవి. వసూలుచేసి పంపిరి. —ఓ. వి.

* * *

విజయనగరం ప్రేమసమాజం సేవ

విజయనగరం పైడితల్లి జాతరలో ఆచార ప్రకారం జంతుబలి జరుగకుండా ప్రేమసమాజ సభ్యులు, గొల్లలమామిడాడ తీవరయామ:దలి కార్యదర్శి కంత్రి అప్పారెడ్డి, కట్టాభిరామరెడ్డి గారలు ఎంతో కృషిచేసి ఆపిరి. అహింసా ప్రచారాన్ని సాగిస్తున్న యీ మండలిసభ్యులు ఎంతైనా అభినందనీయులు. —ఓ. వి.

* * *

గూడూరు - ఏరూరురోడ్డు

ఓ జిల్లా బోర్డు ప్రెసిడెంటుగారూ! గూడూరు ఏరూరురోడ్డును తమరైనా స్వయంగా పరిశీలించి, రోడ్డులోవుండు గతుకులచే గుంటలను పూడ్పించి ప్రజల ప్రయాణ సౌకర్యము నకు పున్యంకట్టుకోమని ప్రార్థన. —బాటసారి.

* * *

కావలి వార్షికోత్సవం

కళాశాలలో ఐక్యరాజ్యసమితి అష్టమ వార్షికోత్సవం వైస్‌ప్రిన్సిపాల్ శ్రీ వి. ముత్తుఅయ్యర్ గారి అధ్యక్షతన 24 తేది జరిగింది ఐక్యరాజ్య సమితి ఆదర్శాలు, అది సాధించిన కార్యములను గూర్చి శ్రీ యస్. కృష్ణస్వామి, డి. యస్. ప్రకాశం, బి. రాధాకృష్ణ, యం మాధవరావు ప్రభృతులుపన్యసించిరి. —మా కావలి విలేఖరి.

* * *

అవనిగడ్డలో లోక్‌పార్టీ సభ

కృష్ణజిల్లా దివితాలూకా అవనిగడ్డలో తాలూకా లోక్‌పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీ పరుచూరి వుమామహేశ్వరరావు గారు అధ్యక్షత వహించిరి. రాష్ట్రఆర్గనైజరు శ్రీ హనుమంతరావు, జిల్లాఆర్గనైజరు అప్పలాచార్యులుగారలు పార్టీ అభివృద్ధివిషయమై ప్రసంగించిరి. గోపాల కృష్ణయ్యగారి మరణానికి సానుభూతిని తెలియ జేస్తూ, తాలూకా పార్టీకార్యాలయం చల్లపల్లి లో పెట్టుటకు పరుచూరి రత్నగిరి గారికి అధికార మిస్తూ, రంగాగారి జన్మదినాన్ని 7 తేదీ జరపాలని, పార్టీసభ్యులను విరివిగా చేర్పించాలని తీర్మానించారు. —మా. వి.

* * *

ప్రొద్దుటూరు బాలవినోదాలు

18 తేది మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కొప్పరపు సుబ్బరావుగారి అధ్యక్షతన ఆంధ్రబాల వినోదసంఘ సమావేశం జరిగింది. ఛేర్మన్ శ్రీ జూటూరు వెంకటసుబ్బయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు. అధ్యక్షులు, ప్రారంభకులు వి. ఆదినారాయణగుప్తగారలు మాట్లాడుతూ పిల్లల విజ్ఞానాభివృద్ధికి యిలాంటి సంఘాలవసరమని, పెద్దలందరూ ప్రోత్సహించాలని, తాము దీనికి చేయూతనివ్వగలమని వాగ్దానం గావించిరి. సంగీత, వినోద ప్రదర్శనములు జరిగినవి. —ఓ. వి.

* * *

నగరి దొంగసారా

నగరి పోలీస్ 20 తేది పోలీసాగారు నాను స్వామి, అన్నామలై, పెద్దబ్బ అనుముగ్గురు యిళ్లను సోదాచేయగా 70 డ్రాముల కాపుడు సారాయి దొరికింది. వారిముగ్గురిని అరెస్టుచేసి, తిరుత్తని సబ్ మేజస్ట్రేటుకోర్టులో హాజరు పెట్టారు. —ఓ. వి.

* * *

తెనాలి పంచాయితీ అధ్యక్షులు

తెనాలితాలూకా పంచాయితీ అధ్యక్షుల సంఘ కార్యవర్గ సమావేశం 20 తేది తెనాలిలో జరిగింది. వాసిరెడ్డి వెంకటసుబ్బయ్య గారు అధ్యక్షతవహించారు. సంఘానికి ఒక భవనాన్ని నిర్మించాలని, తాలూకాకు ప్రత్యేకంగా ఒక సూపర్వయిజర్ను నియమించాలని, జిల్లా హరిజన సంక్షేమ సంఘంలో సంఘానికి ప్రాతినిధ్యముండాలని తీర్మానించారు. భవన నిర్మాణ వుపసంఘంగా వీరిని నియమించారు:- వాసిరెడ్డి వెంకటసుబ్బయ్య, భవనం రామిరెడ్డి, మున్నె సత్యనారాయణ, పావులూరు వెంకయ్య, వెనిగళ్ల బసవయ్య, దొప్పలపూడి వెంకటరత్నం, విష్ణుమొలకల బసవనారాయణ, వెంకటేశ్వరరావు, మురికిడ్డి కోటిరెడ్డి, పరిటాల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల లక్ష్మీనారాయణ, నల్లూరి వెంకటాద్రియ్య, గద్దె వెంకటరాయుడు, పెద్దరాజు సూర్యనారాయణ, అలపర్తి వెంకట్రామయ్య, పరుచూరి లలితాప్రసాదరావు, చీడిపూడి శేషురెడ్డి. —ఓ. వి.

* * *

గ్రామాధికార్లకు శిక్షలు

పశ్చిమ గోదావరిజిల్లా, చింతలపూడి తాలూకా కార్లచెరువు గ్రామాధికారులు శిస్తులు వసూలుచేసి, ప్రభుత్వానికి చెల్లించకుండా దిగమింగారని కేసు పెట్టబడి, మునసబు గంజి వీరరాఘవరెడ్డి, కరణం గన్నవరపు పుల్లయ్యలకు ఏలూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటుచే చెరొక సంవత్సరం కఠినశిక్ష విధించబడింది. —ఓ. వి.

* * *

విడుబ్రోలు సంతాపం

స్థానిక పత్రికాకారదయిలం 18 తేది శ్రీ కె. యల్. సింహాగారి అధ్యక్షతన సమావేశమై జిల్లా జర్నలిస్టుల సంఘకార్యదర్శి శ్రీ యం. లక్ష్మణరావుగారి అకాలమరణానికి చింతిస్తూ, వారికుటుంబానికి సానుభూతిని అందజేస్తూ తీర్మానించారు. —మా. వి.

* * *

అనుమసముద్రంపేట

బండెలదొడ్డిలో పశువులకు నీడలేదు, తాగుటకు నీరులేదు, మేతలేదు చచ్చిపోతున్నవి. బందె వసూలుచేసే మున్సిపాలిటీ గ్రామ, పశువులను ఏంచేస్తుంటారంటారు. కౌన్సిల్దారుగారైనా శ్రద్ధ వహించి తగిన వసతులు కల్పించ కోరుతున్నాను. —శ్రీకంఠయ్య.

కులతత్వం

[4 వ పేజీకొరవ]

పల్లెటూళ్లలో ఆడపిల్లతో నోరువిప్పటమే మహాపరాధం. అందులో యీ ప్రేమలేఖలు చెక్కటం వ్రాతలు చేటుమాత్రమేకాకుండా సాంఘికంగాకూడా నేరంచేసినట్లే. అమాయకులైన ఆడపిల్లల పెళ్ళిళ్ళ విదర్భటంలో పెత్తనం అంతా పెద్దవాళ్ళ చేతుల్లో నేవుంటుంది.

భకేరావు యీ లేఖలన్నీ చూసి యింకేం మాట్లాడలేకపోయాడు. తనభార్య బావమరదులుచెప్పినట్లు నిరాకరించటం అంటే ప్రాణం మీదికి తెచ్చుకోటమే. కులహీనుడవుతాడు కనక తనమాటకు చెలామణివుండదు. ఇట్లా మథనపడి, నమ్మకకలగచేసికొని చివరకు బలవంత బ్రాహ్మణార్థంగానే వివాహ ఒప్పందానికి సంతకంచేశాడు. పిల్ల వైపువాళ్ళు హోద్దా స్తుతుని ఎటువంటి వరకులమీదయినా సంతకం చేయించగల దక్షతకలిగినవాళ్ళయినా తమ ఘనతకి, పొన్న త్యానికి కట్నం "తీన్‌హజార్" తేకాను. "జాధవ్"లస్థితినిగురించి యిహా అనుమానం వదిలింది.

సరిగ్గా కంట్రాక్టును చదవబోతుంటే హోయిబాతి గబగబావచ్చి, పేపరులాక్కొని, "వాళ్ళు కట్నం గిట్నం లేకుండా చేయటంలేదు కాబట్టి, పిల్లను నా తండ్రికిదేచెయ్యచ్చు. తీంజర్ ని నేను. కర్దంటే బలవంతం ఎవరూచేయలేరు." అంటూ హోయిబాతి తన చిన్న తమ్ముడిని ఆలింగనంచేసికొని క్షమాభిక్షకోసం తండ్రి పాదాల మీదవాలాడు. ఈ కలవనితలంపు బెదద ఆయుధపాణులై సమరసన్నాహంలో వచ్చిన వాళ్లని కలవరపెట్టింది. హోయిబాతి చెప్పుతూనే ఉన్నాడు, "నాన్నా! నిన్నూ, తమ్ముడిని చంపుదామనుకొన్నా. కాని పశ్చాత్తాపపడ్డా. మోహానతల్లికి నా భుజబలంలో నమ్మకంలేదు. నేను కులంలేనివాడినని, అటువంటి అల్లుడు దొరుకుతాడని కలలోకూడా అనుకోలేదామె. అందువల్ల నేను సమీలవంతుడిని అవటానికి నిన్నూ, వీడిని చంపేందుకు ఒక పాదరుయిచ్చింది. మొదట నేను సరేఅన్నా. కాని మోహానను పెళ్ళాడాలంటే నేనీ ఘోరకృత్యం చెయ్యాలని నుర్తించా. దానికి మార్గంగా నేనే యీ పాపపు పుచ్చుకోవాలని అనుకొన్నా. సరిగ్గా నేనీ బాకును నోట్లో వేసికోబోతుంటే దుండగులు నిన్ను బలవంతంగా ఒప్పించటానికి చూస్తున్నారనివిన్నా. అది ఆపాహ్యం."

ఎవరైతే భటింపకు కట్నం లాకే లంచం యిచ్చి అయిష్టంగా ఒప్పించజేయాలని చూశారో, వాళ్లే తమఃకళ్లకులాకేం హోయిబాతి కథ నమ్మలేకపోయారు. ఎందుకంటే విషయం హోయిబాతి మోహానలకే కాదు. మన దేదార్ "జాధవ్" పేరు ప్రతిష్ఠలకే ముప్పువచ్చింది. కాని విషంపొట్లం వాళ్లముందుపారేసి హోయిబాతి విసవిస వెళ్ళిపోతుంటే ఆపటానికి గాని, అటు కాయించటానికి గాని ఒక్కడికీ దమ్ములేవు.

చదివిపెట్టకుండానే ప్రేమలేఖలు నిజం అనుకొన్నారు. పరీక్షా పాదు లేకుండానే పొడవుని పాషాణం అనుకొన్నారు. ఏమైనా అటు పెళ్లో, యిటు హాకోర్టుచేయాలనివచ్చిన వాళ్లకి పెద్దకల్లోలం పుట్టించింది.

"ఇది పాషాణమూకాదు పొడుకాదు. పంచదార" అని ఒకడుతూసినా సమావేశంకాస్తా గందరగోళంతో ముగిసింది. అప్పటికి మోహాన పొదరుకు పిడిపోయినా పిడుడిలా మీసాలు మెలేస్తూ సోదరులారా! చూశారా మనకళ్లల్లో కారంకొట్టటానికి తండ్రీ కొడుకులు ఎటువంటి ఎత్తుఎత్తారో! కాని నేను వారికి ఒక హెచ్చరిక చేయదలచా. వాళ్లని చెట్టుకుకట్టేసి అయినా సరే పెళ్ళి జరిపిస్తాం అని" అరిచాడు. "గుర్రాన్ని నీళ్లు తాగించటానికి తీసికెళ్లవచ్చుగాని తాగించలేవుగదా!" అని ఒక యువకుడు ధర్మసందేహం వెలిబుచ్చాడు. "తాగిస్తాం" అన్నాడు. "కాని పక్షి పంజరందాటిపోయిందే" అన్నాడు. "యమలోకంలోంచి అయినా పట్టితెద్దాం." అంది ఒకసారి కోపోద్రేకంతో గుంపు ఆయుధాలని ఝుళిపిస్తూ. అవటం అన్నారుగాని మెల్లమెల్లగా ఎవరికివారు సర్దుకొన్నారు.

ఇప్పుడో! హెడ్మాస్టర్ ట్రాన్స్‌ఫర్ కోసం కలవరపడుతున్నాడు. జనార్దనం కొంచం నదుంకట్టినధైర్యశాలి హోయిబాతి పెళ్ళి పెటాకులులేక కనిపిస్తే ఎక్కడ కంఠం తెగేస్తారో అని రాత్రింటూ బయటపడుతున్నాడు. ఇహ పిల్లవైపువారు పెండ్లికి యత్నాలుచేస్తున్నారు. వచ్చినవరుడిని ఎన్నుకోటానికి స్వేచ్ఛ పొందిన మోహాన పూర్వీకుల జన్మస్థలంలో వుంటోంది. ఆమెకు వంపిలే ఆహారంపట్టుకు నిత్యం ఎక్కడవన్నా విషంకలిసిందేమో అని పరీక్షచేయబడుతోంది. ఇహ రిపబ్లికు పోలీసుల సంగతి అంటారా! ఈ అర్థంకాని విరంతుకళ సాంఘిక వ్యవస్థని ఏంచేయలేకపోయారు. మోక్షం కలగచేసికోటానికికూడా ఏం సంబంధించలా కాబట్టి. (మరాఠీకథ)

ప్రభాతప్రెస్-నెల్లూరు

పుస్తకములు

అన్ని రకముల అచ్చుపనులు అందముగా చేయబడును.

జమీన్‌దారి రద్దు చట్టం

రిస్తుతగ్గుదల చట్టంతో కలిపి

హైకోర్టు అడ్వకేట్ : శ్రీ ఆర్. వెంకటసుబ్బారావుగారి వ్యాఖ్యానంతో

వెల: రు 1-0-0. పోస్టేజీతో

జమీన్ రైతు — నెల్లూరు.

గనోక్వేల్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర్‌ఫార్మసీ రాజమండ్రి.

జమీన్ రైతు చందా

సంవత్సరచందా	రు 6-8-0
అర్ధసంవత్సరచందా	3-4-0
విడిప్రతి	0-2-0

గోదావరి వరద బాధితుల సహాయార్థం గూడూర్లో నాటకం

శ్రీ సిద్దయ్యనాయుడు ప్రభృతుల కృషితో ఎనిమిదివేల రూపాయల సేకరణ

15—10—53 రాత్రి గూడూరు యస్. ఆర్. వి. టాకీసులో గూడూరు అమెచ్యూర్సు వారి అధ్వర్యాన గోదావరి వరదబాధితుల సహాయార్థం 'మధుసేవ' నాటకమున్ను, గోదావరి భీభత్సమను నాటికయున్ను ప్రదర్శింపబడినవి.

ఈ నాటకములో ప్రధాన పాత్రధారి గూడూరులోని ప్రముఖ మైకావ్యాపారి, గూడూరు పురపాలకాధ్యక్షుడు, ఉదారహృదయుడు పసుపులేటి సిద్దయ్యనాయుడు గారు. తాను, తన కుమారుడు కుమార్తెలతో కూడ నటించి ప్రేక్షకుల హృదయాలను హత్తుకపోయారు. వరద భీభత్సం నాటికలో సిద్దయ్యనాయుడు గారు ప్రేక్షకులను అకళంగా, నిజంగానే నీళ్ల పోయేట్టు చేశారు. లక్షలకున్న ఇంత పెద్దభాగ్యవంతుడు చందాలిచ్చినవారి ముఖాన ఏదో అవకతో చించి యిచ్చి మరల ఆ ధ్యానం లేకుండా తన సౌఖ్యాలవైపు చూడకుండా గోదావరి పొంగిందన్న వార్త వినగానే తన తోటనుండి రు 1116 లు ఆంధ్రదేశానికి ప్రథమంగా పంపి, ఆదినంనుండి యింకా పంపేందుకు కృషిచేస్తూవచ్చారు. అదే ఈ 'మధుసేవ'. గోదావరి భీభత్సమే యీయన హృదయంలో పొంగిపోయిందా యనిపించింది. నటనకూడా అట్లేవుంటినది. ఇలాటి ఉదాత్తత - ఐశ్వర్యము మిళితమయి కలిగినమహనీయులు యేకొద్దిమంది ఎక్కడున్నారో కనుపింపేటి అరుదు. ఈ నాటక ప్రదర్శనలో వీరికి అనేకమంది తోడ్పడ్డారు. వారందరిలోను మైస్ ఛేర్మను పూడి వీరరాఘవయ్యనాయుడు, మాగుంట సుబ్బరామరెడ్డి గారలను యెక్కువగా చెప్పవలసియున్నది. వీరందరికీ మా హృదయపూర్వక అభినందనలు.

నాటకం, హాలు కలెక్షను చందాలు అంతా కలసి రు 8200—5—3 లు వసూళ్లు చేశారు. ఇందులో చందాలు:—

శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు గారు రు	601
,, మాగుంట సుబ్బరామిరెడ్డి ,,	516
,, ఆర్. వి. జి. కృష్ణారెడ్డిగారు	508
,, సిద్దయ్యనాయుడు గారు	301
,, సి. ఆర్. రావుగారు	250
,, పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డిగారు	250
,, గారిశల్ & కో వారు	121
,, పూడి వీరరాఘవయ్యనాయుడు గారు	116
,, కుసిదొరయా,	116
,, జి. వెంకటసుబ్బారెడ్డి	116
,, కందమూరు సుబ్బరామయ్య	116
,, సన్నపరెడ్డి సుందరరామిరెడ్డి	116
,, ఏ. పి. రెడ్డి & కో వారు	116
,, అలైడ్ ఎక్సుపోర్ట్సు,	116
,, యజ్. యస్. రెడ్డి & కంపెనీ,	116
,, మైకా ఎక్సుపోర్ట్సు	116
,, షేక్ బాషా	116
,, పెళ్లకూరు వెంకటకృష్ణారెడ్డి	116
,, సన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి	116
,, హిందూస్థాన్ మైకా కన్సర్న్	116
,, యం. వెంకయ్యనాయుడు	116
,, పాలెపు దశరథరామిరెడ్డి	116
,, పొన్నలూరు కోటారెడ్డి	116
,, కె. యం. కెర్ పాటిక్	116
,, గున్నూరు జానకిరామిరెడ్డి	116
,, కేమారెడ్డి బలరామిరెడ్డి	116
,, ఆలం సుబ్బరామయ్య	116
,, పి. వి. రత్నం	116
,, మినర్వా మైకా కంపెనీ	116
,, దొడ్ల నారాయణరెడ్డి	116
,, సి. వెంకటేశ్వరరెడ్డి	116
,, డి. యస్. రెడ్డి	116
,, టి వి. కృష్ణయ్య	116
,, కరేటి జానకిరామిరెడ్డి	100

హాలులో టోలి కలెక్షను 112—5—3 మినహా, దంతా రు 100 లకు తక్కువ చందాలు చేసిన మొత్తం.

* * *

గూడూరు శాంతిసేవాసంఘం అధ్యక్షులు జనపాల సుబ్బరామయ్యగారు గోదావరి వరద బాధితుల సహాయార్థం రు 89 లు వసూలు చేసి పంపిరి.

—మా. వి.

క్రొత్తపత్రికలు

తెలుగు దేశం

వారపత్రిక, సంపాదకురాలు : శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి. ప్రచురణ : ప్రతి గురువారం. విడి ప్రతి : వి. జీ. మూడణాలు. అడ్రసు A-10-756 హిమయత్ నగర్, హైదరాబాద్ (దక్కన్)

హైదరాబాద్ స్వతంత్ర పోరాటం సమయములో విజయవాడనుండి వెలువడుతుండిన 'తెలుగుదేశం' మధ్యలో కొంతకాలం ఆగిపోయి, తిరుగా నాలుగు సంచికలనుండి ప్రారంభమైంది. హైదరాబాద్ రాజకీయాలు, హైదరాబాదు వ్యవసాయ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారి యూరప్ పర్యటనానుభవాలు, ఆర్థిక స్థితిగతులనుగూర్చి రంగాగారి వ్యాసం, గేయాలు, కథలు, విమర్శలు, సినిమా వగైరా అనేక విషయాలు మాకందిన నాల్గవ సంచిక నలంకరించివున్నాయి. పత్రిక క్రవున్ సైజులో, పన్నెండు పేజీలతోవుంది. ఆంధ్రవార్తలకు తోడు, హైదరాబాదు రాజకీయాలనుకూడా తెలుసుకోగోరువారికి యీ పత్రిక ఎంతో వుపకరిస్తుంది.

స్వతంత్ర భారత్

రాజకీయ పక్షపత్రిక. డబుల్ క్రవున్ సైజు 4 పేజీలు. ఎడిటరు ఏ. వి. కృష్ణశాస్త్రి. కార్యాలయం: 12 కుమారప్పమేస్త్రివీధి, మద్రాసు 1. సంవత్సరం చందా రూ 3-0-0 విడిప్రతి : 0-2-0 లు.

సినిమాపత్రిక 'చిత్రలోకం' ద్వారా ఆంధ్రపాఠకులకు పరిచయమున్న కృష్ణశాస్త్రిగారి సంపాదకత్వాన వెలువడిన క్రొత్తపత్రిక యిది. సంచలనాన్ని కలిగించే రాజకీయ వార్తలతో, విమర్శలతో యీపత్రిక కూడివుంది.

ముఖ్యవార్తలు

(4 వ పేజి తరువ)

న్నారు. పాకిస్థాన్ అధికారిక మతస్థింతప్పు మరి ఏదీ వుండగూడదని రాజ్యాంగంలో నిర్దేశించబోతున్నారు. దీనిని ఆరాజ్యాంగ పరిషత్తులోని కాంగ్రెస్, తదితర అల్పసంఖ్యాక వర్గాలు ప్రతిఘటించబోతున్నాయి.

కాశ్మీర్ భవిష్యత్తు

భారతదేశంలో కాశ్మీర్ చేరిక శాశ్వతమని, దానిమార్పు వుండదని, దీర్ఘంగా ఆలోచించిన పిమ్మటే అనిర్ణయం జరిగిందని, భారతదేశంతో కలిసివుంటేనే కాశ్మీరుకు క్షేమమని, దూరహస్తాల చేతిలోవున్న పాకిస్థాన్‌తో కాశ్మీర్ చేరదని కాశ్మీర్ ప్రధాని బక్షి గులాం మహమ్మద్ స్పష్టంగా ప్రకటించాడు.

కార్మికులకు రక్షణ

పెద్దపెద్ద పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మికులను నిజంగున పనినుండి తొలగించుటను అరికడుతూ ఇండియాప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జారీ చేసింది. మిల్లులలోని ప్రత్యేక క్లిష్టపరిస్థితులదృష్ట్యా యీ ఆర్డినెన్సు జారీ చేయవలసివచ్చిందని ప్రభుత్వం ప్రకటించింది. ఒకవేళ కార్మికులను నిలపదలచుకుంటే వారికి తగిన పరిహారం చెల్లించవలసివుంటుంది. ఇది కార్మికులకు ఎంతైనా రక్షణను చేకూర్చగలదు.

చలపతిరావుగారికి అమెరికా ఆహ్వానం

విజయవాడ మునిసిపల్ ఛేర్మన్ శ్రీ డాక్టరు టెన్నేటి చలపతిరావు గారిని, స్థానిక సంస్థల పరిశీలించుటకు అమెరికాలో పర్యటించవలసిందిగా అమెరికా రాయబారి ఆహ్వానించాడు. చలపతిరావుగారు మద్రాసుస్థానిక సంస్థ సంఘ కార్యదర్శిగా వున్నారు.

ఇటలీలో భూదానయజ్ఞం

ఇటలీలో ప్రభుత్వమే భూదానయజ్ఞాన్ని కొనసాగిస్తున్నది. భూసంస్కరణలక్రింద భూస్వాములనుండి లాగుకున్న 6,40,000 ఎకరాలను 51, 566 మంది భూమిలేని పేదలకు పంచింది. ఇప్పుడు 18, 300 ఎకరాలను 1200 మంది పేదలకు దానం చేసింది.

రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్సు ఫెడరేషన్

ఆంధ్రరాష్ట్రంలోని షెడ్యూల్డు క్యాస్ట్సు ఫెడరేషన్ (అంబేద్కర్ పార్టీ) ప్రభుత్వానికి ప్రతిపక్షంగా వ్యవహరించుటకు నిర్ణయించింది. ఆంధ్రరాజధాని విజయవాడ - గుంటూరుగా వుండాలనికూడా తీర్మానించింది. ఆంధ్రశాసనసభలో యీ పార్టీ సభ్యులొకరుమాత్రం వున్నారు.

సంస్థానాధీశులపై పన్ను

ప్రభుత్వమిచ్చే భరణము, ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్ల మొత్తములపై తప్ప తక్కిన అన్ని ఆదాయాలమీద ఆదాయపుపన్ను, సూపర్ టాక్సు వేయుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాలుసరే పోయాయి, మాపాలిటి దింగవిరమైన పన్నుల విధింపైనా లేకుండా చేయండి అని సంస్థానాధీశులు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. 18 of 53. E. P. 119 of 58.

కాకూను వెంకటసుబ్బారెడ్డి, పాళెం - అనంతపురం - కావలితాలూకా —వాది.

మెట్టికాయల అబ్బయ్య (ఫురఫ్) కొండయ్య మనుబోలుపాడు - కావలి తా॥ —ప్రతివాది.

యీక్రింది పట్టిదాఖలా ప్రతివాదితాలూకు స్థిరాస్థిని 4—11—1953 తేదిన కావలికోర్టు రొదుకటు వేలము వేయబడును.

—: ఆస్థిపట్టి :—

(1) కావలి సబ్‌రిజిస్ట్రరులో చేరిన కావలి తాలూకా మనుబోలుపాడుగ్రామంలో ప్రతివాదికి హక్కు—అనుభవంగల నె 4 రు పట్టాదాఖలా సర్వే నె 175/2 రు యం 2—23 ట్లులో ప్రతివాదికి హక్కుగల యం 0—20 ట్లుకు హద్దులు:- [తూ—ర] కమిటి రామకృష్ణయ్యభూమి [ప] చేజర్ల వెంకారెడ్డి వగైరాలభూమి [ఉ] వంటకాల్వ. యీ హద్దులలోని యం 0—20 ట్లు శిస్తు రు 2—0—0 లు మాగాణి. పాట రు 200/- లు.

(2) డిటో గ్రామంలో నె 127 రు పట్టాదాఖలా మాగాణి సర్వే నె 324 రు యం 4—9 ట్లులో ప్రతివాదికిహక్కుగల యం 0—40 ట్లుకు హద్దులు:- [తూ] మిట్టపల్లి కోటయ్యభూమి [ద] కూరపాటి కొండయ్య భూమి [ప] మెట్టికాయల మాలకొండయ్యభూమి [ఉ] కనుపర్తి సుబ్బరామయ్యభూమి. యీహద్దులలోని యం 0—40 ట్లు శిస్తు రు 4—0—0 లు. పాట రు 400—0—0 లు. వేలంవాయిదా 4—11—53 తేది.

—యం. వెంకటనారాయణయ్య, అడ్వకేటు - కావలి.

చోడవరం డి॥ ము॥ కోర్టులో

O. S. 307 of 51. E. P. 156 of 53.

అయితిరెడ్డి సూరడు (ఫురఫ్) దేముడు —వాది.

క్రిపాద నర్సింహ్వాంవగైరా —ప్రతివాదులు.

వేలంప్రకటన:. యీ నెంబరు ప్రతివాదుల తాలూకు దిబ్బరి అగ్రహారములోవున్న అరతీగ సంజ్ఞగల కూరవృక్ష సహితమైన మెరకపొలం అనేపల్లం యం 1—0 ట్లు భూమి పై కోర్టులో 16—11—53 తేది వేలం కాబడును.

—వి. వి. తిమ్మర్సుపంతులు, వాదివకీలు

చోడవరం డి॥ ము॥ కోర్టులో

O. S. 318 of 51. E. P. 157 of 50

గాలి గుర్నాలు (ఫురఫ్) మునిలి —వాది.

క్రిపాద నర్సింహ్వాంవగైరా —ప్రతివాదులు.

వేలంప్రకటన:. యీ నెంబరు ప్రతివాదుల తాలూకు దిబ్బరిఅగ్రహారంలోవున్న సుబ్బారాయుడు చెక్క క్రింద రెండు తీగులు సంజ్ఞగల యినాం మెట్ట పల్లం యం 2—0 లు భూమిని పైకోర్టులో 16—11—58 తేది వేలంవేయబడును.

—వి. వి. తిమ్మర్సుపంతులు, వాదివకీలు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 359 of 1953.

ఘంటసాల సీతారామయ్య —వాది.

అన్నంగి బలరామయ్యవగైరాలు—ప్రతివాదు.

(1) అన్నంగి బలరామయ్య (2) అన్నంగి కృష్ణయ్యలను ప్రతివాదులకు ఇందువల్ల తెలియచేయునదేమనగా:-యీనెంబర్ను 29—4—44, 14—8—48 తేదీలు గల ఆధమాన పత్రములు తాలూకు అసలు ఫాయిదాలను ప్రతివాదులవల్ల రాబట్టుకొనుటకు వాది దావాచేసి యున్నందున ఇందువిషయమై ప్రతివాదులుగల ఆక్షేపణలు 16—11—53 తేదిన పై కోర్టుకు పగలు 11 గంటలకు హాజరై తెల్పుకోవలెను.


—జి. వి. సుబ్రహ్మణ్యం, వాదిఅడ్వకేట్.

FOR SALE
TABLET MAKING MACHINE
వాడబడని - రెండు డైస్‌గల కొత్తది -
చేబిలెట్లు చేయు మిషన
అమ్మబడును.
వివరాలకు:
డాక్టర్ సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట, నెల్లూరు.



హృదయాలరాణి
మరులు కలిపి, ఎక్కువకాలం వుండి, దూరమునకు అందజేయు దానిపరిమళం లక్షలాదిస్త్రీల హృదయాల మార్ గొన్నది. ఇందులో స్పిరిట్ లేదు. శాంపిలుకు 4 అణాల పోస్టుబిళ్లలంపండి.
Anglo Indian
Drug &
Chemical Co.,
BOMBAY-2.

రెడ్డి అండ్ కో
(రిజిస్టర్డు)
H. O. గోపాలపురం [తూర్పు గోదావరిజిల్లా]
కుష్టు — బొల్లి
సుఖరోగాది చికిత్సావిపుణులు
కేటలాగు వుచితము.
— విజ్ఞప్తి —
మహాశయులారా!
నెల్లూరు మరియు చుట్టుప్రక్కల జిల్లాల వారి సౌకర్యార్థం మా బ్రాంచి ఆఫీసు నెల్లూరుటవున్ కాపురవిధిలో పెట్టియున్నాము. మా కంపెనీ ఔషధములు కేటలాగులో నిర్ణయించియుండు ధరలకే మా నెల్లూరు బ్రాంచిలోగూడా తగు సలహాలతో మా ఔషధములే విక్రయించబడును మూడ్రవ తెర్మీదుపొందిన తగు అనుభవజ్ఞులనే నెల్లూరు బ్రాంచి మేనేజరుగా నియమించి వున్నాము. కావ మా ఔషధములు కావలసినవారు పైబ్రాంచిలోపుచ్చుకొనుటలాభకరము. వృథాశ్రమ, ఖర్చులులేకుండును.



గ్రామసీమలను కళావంతంజేసే కమ్యూనిటీ ప్రాజెక్టులు

(3వ పేజీ కొరవ)

కలసిన కథకాలివి. రోజూ ప్రభుత్వం పనిచేయటం కేరుకలాస్తూ, విమర్శించటంకాదు—ప్రజలే తమ మేలుకోసం పాగిస్తున్న భవ్యకృషి ఇది.

భవనాపమువో విశాలాలిచ్చినాని, ఉచిత మూగాలచ్చి పనిచేసినాని, కిర, కమ భేదాలంలే కుండా అందరూ ఈ సామాజిక వికాస ఉద్యమంలో పాల్గొనవచ్చు. ఓ ప్రాంతంలో ఆధికా హాకోత్పత్తికై పంటకాల్వను తవ్వటం; అవిద్యమపారద్రోలటానికి ఓ పాఠశాలను నిర్మించడం; ఆకారోగ్యాన్ని రూపుమాపటానికి ఓ వైద్య కేంద్రాన్ని నెలకొల్పటం; రవాణా అభివృద్ధికై రోడ్డును నిర్మించడం; పాముదాయకమైన కాపుఱవగైరా నిర్మించడం; ప్రజల సంస్కృతి వభివృద్ధిపరచటానికి ఆటస్థలాల నేర్పాటు చేయడం, గ్రంథాలయాలను స్థాపించడం వగైరా కార్యక్రమంలో ప్రజలప్రోయస్సునై వారిజీవ పాల్గొనేటట్లు చేయడమే చమూజవికాస పథకాల లక్ష్యం. ప్రజలు స్వయంశక్తితో పాధించుకొనలేని అభ్యుదయంలేదు అని ఈ వుద్యమం నిరూపిస్తుంది. ప్రజలు వున్నతమైనజీవనస్థాయిని అందుకొంటారు. దేశములోని ప్రజాస్వామిక వ్యవస్థ ఈ వుద్యమంవల్ల స్థిరపడి పురోగమిస్తుంది.

పథకాల వివరాలు

ఈసామాజిక వికాస వుద్యమానికి తోడ్పడడానికి ఆమెరికా పూనుకున్నది. వీటినిర్వహణకు 5 కోట్ల డాలర్లు యిచ్చింది. మన కేంద్ర ప్రభుత్వం రు. 35 కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి అంగీకరించింది. రెండో ప్రభుత్వం పనిచేయటం కేరుకలాస్తూ, విమర్శించటంకాదు—ప్రజలే తమ మేలుకోసం పాగిస్తున్న భవ్యకృషి ఇది.

థవనూపమంలో విశాలాలిచ్చినాని, ఉచిత మూగాలచ్చి పనిచేసినాని, కిర, కమ భేదాలంలే కుండా అందరూ ఈ సామాజిక వికాస ఉద్యమంలో పాల్గొనవచ్చు. ఓ ప్రాంతంలో అధికాహార

చిత్రసీమలో ★ ★ ★

విజయదశమి

గీతాంజలి

'గీతాంజలి' అన్న పేరు చదవగానే చాలా మందికి- విశ్వకవి విరచితమైన విశ్వవిఖ్యాత గ్రంథం 'గీతాంజలి' జ్ఞాపకం వచ్చుతుంటుంది. నేను వ్రాస్తున్నది దాన్ని గురించికాదు. మ్యూజిక్ డైరెక్టర్ రంగారావు అంటే వీణ రంగారావు ఏర్పరచిన జంత్రి సమ్మేళనం పేరే "గీతాంజలి". GEETHANJALI - ఇది పది కొండు అక్షరాలు, అలాగే పదకొండు వాయిద్యాలు! పదకొండుకు సంకేతములైన వాద్యకారులు. స్వర రాగ తాళాలకి లయలబ్ధమైన శాస్త్రీయతను, అందించే జవర జంత్రి వాద్యకారుల ఈ సమ్మేళనం-విజయదశమినాడు ప్రథమంగా, ప్రారంభోత్సవం చేసుకొంది. గీతాంజలి కార్యాలయం 27. రంగనాథంవీధి. ప్లే బేక్ గాయకులు మాధవపెద్ది సత్యం, ఎ. యం. రాజా, కుమారి పద్మ- జేన్సడైరెక్టర్లు రామ్మూర్తి, దయాళ్ శరన్ - మొదలైనవార్లు పూజకి వచ్చారు. చందన తాంబూల ఫలాదులను గీతాంజలివారు ఆహ్వానితులకి యిచ్చి సత్కరించడమే గాక కొన్ని ట్యూనులను శ్రావ్యంగా వినిపించారు. కుమారి పద్మ కొన్ని పాటల్ని పాడింది.

కర్నాటక సంగీతంలోనూ, లైట్ మ్యూజిక్‌లోనూ, హిందూస్థానీ బాణీలోనూ మంచి పరిశ్రమ వున్న ఈ గీతాంజలిని ఫిలింప్రొడ్యూసర్లు ఉపయోగించుకోవడం అవసరం. నిర్మాణాత్మక విధానంలో సుశిక్షణ పొందివున్న ఈ వాద్యకారులబృందం- చిత్రసంగీతంలో చిత్రమైన సరళులను ఘనతలను వినిపిస్తుంది. ఈ బృందాన్ని అప్పుడే అంజలీ పిక్చర్స్‌వారు, ప్రతిభావారు 'బుక్' చేసుకున్నారు. పుష్పం పుట్టగానే పరిమళిస్తుంది గా!

"నాద తనుమనిశం శంకరం -- నమామి మే మనసా శిరసా".

అంజలియింట్లో

అంజలీ పిక్చర్స్‌వారి ప్రొడక్షన్ నెం. 2. కి విజయదశమినాడు ప్రారంభోత్సవం జరిగింది. ఆదినారాయణరావు అంజలీదేవి ఇద్దరూ పూజ చేశారు. నాగేశ్వరరావు, శేదాంతం రాఘవయ్య, రాజారెడ్డి, నల్ల రామ్మూర్తి, డైరెక్టర్ ప్రసాద్ మొదలైన చిత్రసీమ వ్యక్తులు చాలా మంది ఈ పూజోత్సవానికి వచ్చారు. గీతాంజలి ఆర్కెస్ట్రా "వాతాపి గణపతిం భజే" అన్న ప్రార్థనని శ్రావ్యంగా వాయించారు. కొత్త చిత్రంతాలూకు అగ్రిమెంట్స్‌కి అన్నాయి, అంటే ఆదినారాయణరావు పనుపుతో శ్రీకారాన్ని చుట్టారు. అనంతరం అందరికీ గంధ పుష్ప ఫలాదుల్ని, తాదంబూల్ని యిచ్చి సత్కరించారు. ప్రొడక్షన్ నెం. 2. విజయవంతం అవాలని అందరూ అంజలీ ఆదినారాయణరావుల్ని అభినందించారు.

వినోదా ఆఫీసులో

వినోదా ప్రొడక్షన్ ఆఫీసులో- తేదీనాడు శత వినోదోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని -గోదావరి వరద బాధితుల సహాయనిధిని ఆంధ్రప్రభకి, 17.10.53 తేదీ ఉదయం సమర్పించారు. ప్రధ సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావుగారికి, వినోదాతరపున శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారు 13 వేల రూపాయలను అందించారు. అందరి స్నా కుటుంబరావుగారు వినోదాసంస్థని అభినందించారు. పుష్పాకుటూ పార్లవారు 'దేవదాసు' చిత్రం శతదినోత్సవం నాటి పూర్తి రాబడిని గోదావరి వరద బాధితులకు సమర్పించిన వినోదావారిని మెచ్చుకొంటూ. తేదరాపుచిత్రం తన హృదయాన్ని కదిలించిందనీ, రెండుమూడుసార్లు ఆ చిత్రం లోని సన్నివేశాలు తన కళ్లకి కట్టినట్లున్నాయనీ, అన్నారు. నాగేశ్వరరావు, సావిత్రి, వేదాంతం రాఘవయ్యగార్లు మాట్లాడేరు. హుండీలద్వారా ఆటోగ్రాఫులద్వారా నిధిని సేకరించిన నటీనటుల కృషిని వివరిస్తూ శ్రీ రాఘవాచారిగారు ప్రసంగించారు. అనంతరం అల్పాహారవిందు జరిగింది. రాఘవాచార్యులుగారు వందన సమర్పణం చేశారు.

వాహినీ స్టూడియోలో

జనతాపిక్చర్సువారు తమ చిత్రం 'పరివర్తన'కి వాహినీలో రికార్డింగ్ చేశారు. దీని రచయితలు అనిసెట్టి, పినిసెట్టి, కొడవటిగంటి, మధుమూర్తి. అమరనాథ్, ఆర్. నాగేశ్వరరావు, యన్. టి. రామారావు ఆదిగాగలవారు నటించేరు. డైరక్టర్ తాతినేని సూర్యప్రకాశరావుని ప్రసాద్ గారూ, చక్రపాణిగారూ పుష్పమాలాంకృతుల్నిచేసి దీవించారు. పి. నాగేశ్వరరావు "రంగు రంగుల బొమ్మలూ, రమ్యమైన బొమ్మలు" అనే పాటనీ, ఘంటసాల ఒక సాంగ్‌ని పాడేరు.

రేవతి స్టుడియోలో

'ప్రియురాలు' నిర్మాత 'రేవతి'లో 'నిరుపేదలకి' విజయదశమినాడే ప్రారంభోత్సవం జరిపేరు. జమున, శారదసరస్వతి, ఆర్. నాగేశ్వరరావు, అమరనాథ్, టి. వి. రాజు మొదలైన ప్రముఖులువచ్చారు. దీనికికూడా తాతినేని సూర్యప్రకాశరావే దర్శకుడు.

ప్రారంభోత్సవంతోటే షూటింగు ప్రారంభమైంది. హీరో నాగేశ్వరరావు రిక్షా లాగే సెట్‌ని కెమెరా రికార్డుచేసింది. ఇక్కడ చిత్రం ఎటువంటే నటుడు ఆర్. నాగేశ్వరరావు 'క్లోజ్‌షాట్'గా వ్యవహరించాడు, ఈ మధ్య హిందీ చిత్రాలకి నటులచేతనే ఇలా చేయిస్తున్నారు. దీన్ని మనవాళ్ళు తొలిసారిగా ప్రవేశపెట్టేరు.

పెళ్లి పెద్దలు

విజయదశమినాటి అర్ధరాత్రివేళ వికాస పిక్చర్స్‌వారు తమ చిత్రం "పెళ్లిపెద్దలు"కి ప్రారంభోత్సవం జరిపారు వీ యల్. రాయ్ దర్శకుడు. వైకుంఠ రామశర్మ ఆలోచించి, సీను నెం. 20 ని షూట్ చేశారు. కుమారి కృష్ణవేణి కొబ్బరికాయలు ఫలకటిస్తూన్న జానకి ఛాయాదేవుల్ని కెమెరా రికార్డుచేసింది. రావూరి సత్యనారాయణ గారి కలం పోస్యాన్ని చిమ్మించిన ఇతివృత్తం పెళ్లిపెద్దలు. శీతావతి, ఆర్. వి. కృష్ణారావులుకూడా నటిస్తున్నారు. ఈ పెళ్లిపెద్దలు కథ 24 గంటలలో జరిగిన కథట.

ఘంటసాల బలరామయ్య గారి కొత్తచిత్రం

ఘంటసాల బలరామయ్య ఇటు రికార్డింగూ అటు షూటింగూకూడా జరుపుతున్నారు. ఈయన తియ్యబోయే చిత్రం శాస్త్రీయ ప్రధానమైంది. ఇందులో అంజలి, యన్. టి. రామారావు, రంగారావు మొదలైన ప్రముఖులు నటిస్తున్నారు. మొన్న నే మ్యూజిక్ డైరెక్టర్ ఆక్వేద్మా రెండుపాటల్ని రికార్డుచేశారు. అందులో ఒకటి. మ్యూజిక్ డైరెక్టర్ ఘంటసాలపాడేరు అది చాలా శ్రావ్యంగా ఉంది.

— మల్లర్.

స్త్రీ కాలము

కథాసాగరం 3

కథల సంపుటి. రచన: మాలతీ చందూర్. ప్రచురణ: దేశీ ప్రచురణలు, విజయవాడ. 1/8 క్రౌన్ సైజులో 110 పేజీల పుస్తకం. ఇందులో 12 కథలున్నాయి. వెల రూ 1-0-0. దీనిపై విపుల్య మరుసంచికలో.

•   •   •

సి. ఐ. డి లేక ఘరానామనిషి

అపరాధ పరిశోధక సాంఘిక నాటకము. రచయిత: అంకి కృష్ణమూర్తి. పబ్లిషర్స్: వాను మాన్ బుక్‌డిపో, గుడివాడపోస్టు, కృష్ణాజిల్లా. వెల 1-4-0 లు. సమీక్ష తర్వాత.

•   •   •

భూదాన ఉద్యమం

తెలంగాణాలో ఆచార్య వినోబాభావే భూదాన యజ్ఞ యాత్ర యీ చిన్ని పుస్తకంలో వివరించబడింది. లేఖకుడు: ఉమ్మెత్తల కేశవరావు, ప్రచురణ: హైదరాబాద్ భూదాన యజ్ఞ సమితి. వెల 0-2-0.

•   •   •

సంపత్తి దానము

భూదానయజ్ఞం తర్వాత, ఆచార్య వినోబాభావే ప్రారంభించబడిన వుద్యమం సంపత్తి దానం. దీన్నిగూర్చి యీ చిన్ని పుస్తకములో శ్రీ కృష్ణదాస్‌జాజూ వివరించిరి, దీనిని తెలుగులోకి శ్రీ చుండి జగన్నాథంగారు అనువదించారు. ప్రకాశకులు: భూదానసమితి, గాంధి భవన్, నాంపల్లి,హైదరాబాద్. వెల 0-2-0.

•   •   •

రైతే చెప్పాలి

వ్యవసాయరంగంలో నవీన, అభివృద్ధి పద్ధతుల ప్రాధాన్యతను రైతులకు వివరిస్తున్న పుస్తకంఇది. వ్యవసాయరంగంలో క్రొత్త పద్ధతులను అవలంభించి అధికలాభంపొంది ఇతర రైతాంగానికి మార్గదర్శకులైన కొంతమంది రైతుల స్వానుభవాలు యీపుస్తకంలో యివ్వబడ్డాయి, వివిధపంటలసాగు విధానాలు సచిత్రంగా వివరించబడ్డాయి. ప్రతిరైతు తప్పక చదువవలసిన పుస్తకం. ఇది మద్రాసు ప్రభుత్వ సమాచారశాఖవారి ప్రచురణ.

•   •   •

సామాజిక వికాస పథకములు

ఇండియా ప్రభుత్వం అమలుజరుపుతున్న సామాజిక వికాస పథకముల (కమ్యూనిటీ ప్రాజెక్టుల)నుగూర్చి యీపుస్తకంలో వివరించబడింది. ఇది ప్రతిపక్షకుడు చదివి కమ్యూనిటీ ప్రాజెక్టులు సాధిస్తున్న గ్రామాభ్యుదయాన్ని తెలుసుకోదం అవసరం. మద్రాసుప్రభుత్వ సమాచారశాఖప్రాస్తే యీపుస్తకాలు లభిస్తాయి.

•   •   •

వివేకానందుడు

పద్యకావ్యం : రచయిత : 'బాలసరస్వతి' ఉండేల మాలకొండారెడ్డి. ప్రకాశకులు: శీర దయా పట్టిశేమన్న, కర్రి అప్పారెడ్డి, గొల్లల మామిదాడ, (వయా) ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా. వెల రూ 2-0-0 లు.

•   •   •

అరుణోదయ గ్రంథమాల వారి ప్రచురణలు

సిద్ధయోగి చరిత్రము

రచయిత గద్వాల ఆస్థాన కవి శ్రీ కవిసింహపోతూరి శాస్త్రి పద్యకథానుల కృతి ధన్య : బ్రహ్మశ్రీ శర్లల్ల వీరబ్రహ్మాచార్యులు వెల రూ 2-0-0.

వీరబ్రహ్మ కావ్యరత్నములు

సంపాదకులు : శ్రీ వీరబ్రహ్మాచార్యులు వెల 0-6-0 లు.

విమాన శాస్త్రము

హిందీకి తెలుగు అనువాదం. అనువాదకులు హిందీసాహిత్య, విశారద, రాష్ట్రభాషాప్రవీణ పుత్తేటి సుబ్రహ్మణ్యాచార్యులు. వెల 0-8-0.

శివతాండవం

అనువాదకులు: పుత్తేటి సుబ్రహ్మణ్యాచార్యులు. వెల 0-4-0 లు.

శ్రీమచ్ఛిల్ప విద్యాకళహస్యోపనిషత్

ప్రకాశకులు : బర్లల్ల వీరబ్రహ్మాచార్యులు

పైపుస్తకములన్నియు శ్రీ వీరబ్రహ్మాశ్రమం, దుర్గ్యాతపోస్టు, కడపజిల్లా - అడ్రసుకు వ్రాసిన లభ్యం కాగలవు.

అందాన్ని — ఆనందాన్ని రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగలవర్తకులు
చిన్నబజారు — నెల్లూరు.

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మాహందు అమోఘంగా పనిచేస్తుంది.
ఆ వ్యాధినుండి విముక్తిచేస్తుంది
దిగులుపడవలదు. వారంమందు రు 7 లు.
బొమ్మా జితేంద్రి
(బొమ్మ వేళ్ళులు కుమారులు) నెల్లూరు.

యోగ రత్నాకరము
ఆయురారోగ్యములగోరువారందరు చదువదగినది
ప్రథమ - ద్వితీయసంపుటములు రు 13 లు.
తపాలు ప్రత్యేకము.
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
దండువారివీధి — నెల్లూరు.

కుష్ఠు — బొల్లి
వగైరా మేహవ్యాధులు — సెగ — సవాయి
వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
వ్రాయుతూ ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]
"అర్కశాలాభిపమఠ"
గోపాలపురం : : తూర్పుగోదావరి.

జమీన్‌రైతు చందా

సంవత్సరచందా	రూ. 6-8-0
అర్ధసంవత్సరచందా	3-4-0
విడిప్రతి	0-2-0

జిల్లాలోవర్షం: వెల్లువలు: చెర్వులు, రోడ్లునష్టం!

132 చెరువులు తెగినట్లు వార్తలు: సైదాపురంఏట్లో ప్రభుత్వోద్యోగిమృతి

★ గూడూరువద్ద ట్రంకురోడ్డుకు గండ్లు, పొదలకూరు మార్గాన 30 తేదినుండి రాకపోకల కేర్పాటు ★

కలెక్టరు బసవరాజుగారి వివరణ

జిల్లాకలెక్టరు శ్రీ డి. బసవరాజుగారు 27 తేది పత్రికావిలేఖరుల సమావేశంలో యిటీవల వర్షాలు, వాటివల్ల కలిగిన నష్టాలనుగూర్చి వివరించారు.

జిల్లాఅంతటా సరాసరి 10 అంగుళాల వర్షం కురిసింది. కావలి తాలూకాలో వున్నంతవర్షం (21 అంగుళాలు) మరేతాలూకాలోనూలేదు. వెంకటగిరిలో ఆరుగంటలలో 9 అంగుళాల వర్షం కురిసి, రికార్డు బ్రేక్ చేసింది. ఉదయగిరి తాలూకాలో 12 అంగుళాలు పడింది. ఏడుసంవత్సరాలిటీవల యింతవర్షం యీతాలూకాలో లేదట.

ఈ వర్షాలవల్ల మెట్టతాలూకాలలోవున్న టెలిగ్రాఫ్ పోస్టులు దెబ్బతిన్నాయి. అయినా పనిచేయడంలేదు.

ట్రంకురోడ్డుకు గూడూరు సమీపంలో కంబలేరు ప్రవాహంవల్ల అప్పుడు వేసివుండిన డైవర్షన్‌రోడ్డు కొట్టుకొనిపోయింది. దీనితో గూడూరు నెల్లూరు మధ్య రోడ్డుమీద రాకపోకలు లేవు. సింగరాయకొండవద్దకూడా ట్రంకురోడ్డు కొద్దిగా దెబ్బతిన్నదిగాని వెంటనే బాగుచేయబడింది. గూడూరు నెల్లూరు మధ్య రోడ్డు బాగుచేయుటకు రెండుమాసాలు పడుతుందట. ఈలోగా రాకపోకలను పొదలకూరుగుండా మళ్ళిస్తున్నారు. గూడూరు - పొదలకూరురోడ్డులో రావిచెరువు తెగినందువల్ల గోగినేనిపురంవద్ద పడ్డ గండ్లు పూడ్చివేయబడ్డాయి. గూడూరు పొదలకూరుమధ్య పొదలకూరుగుండా 30 తేది వుదయంనుండి ట్రాఫిక్ వుంటుందని తెలుస్తున్నది. ఈ మార్గం 17 మైళ్లు చుట్టువుంటుంది.

పొదలకూరువద్ద కండ్లేరుబ్రిడ్జికి ఇరుప్రక్కలా తెగపోసి రాకపోకలాగిపోయినవి. కండ్లేరు ప్రవాహం బ్రిడ్జిపైకూడా 5, 6 అడుగు లుండినదట. ఒకసమయంలో కండ్లేరు 25 అడుగులకు పొంగిందట.

ఇవిగాక వెంకటగిరి, నాయుడుపేటరోడ్డుకు గొట్లగుంటవద్ద గురివిందకాలువ ప్రవాహంవల్ల గండ్లు ఏర్పడ్డవి. అట్లనే వెంగోడు, గొల్లపల్లి మధ్యకూడా రోడ్డు దెబ్బతిన్నది.

సింగరాయకొండ, కనిగిరిరోడ్డు; టంగుటూరు కొండపిరోడ్డుకూడా చెడిపోయినవి.

జిల్లాలో మొత్తం దాదాపు 140 చెరువులు గండ్లుపడ్డాయి. ఇందులో వెంకటగిరితాలూకాకే ఎక్కువ నష్టం కలిగింది. వీటి మరమ్మతులవగైరా పనులు చూచుటకు ఇంజనీర్లకు ఆదేశింపబడింది.

పైర్లకు చెప్పుకోదగినంత నష్టమేమీలేదు. కాని చెరువులు తెగినందున చేలల్లో మేటవేసి బడ్డందున, రైతులకు అప్పులిచ్చుటకుగా లక్ష రూపాయలు మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాసివున్నానని, వుత్తర్వువచ్చిన వెంటనే రైతులకు యివ్వగలనని కలెక్టరుగారు తెలియజేశారు.

యీ వెల్లువలో ప్రాణనష్టం అంతగాలేదు. 23 తేది సైదాపురం ఏటిలో దాటుతున్న సర్వేయార్ వద్ద హైమ్యాన్‌గా పనిచేస్తుండిన వి. వెంకయ్య అనేఅతను కొట్టుకునిపోయాడు. అతనిశవం దొరకలేదు.

జిల్లాలో చాలచోట్ల రోడ్లు నష్టమయ్యాయి. జిల్లాబోర్డు రోడ్లన్నిటిని మరమ్మతు చేయుటకు వుత్తర్వు చేయబడింది.

ఈ వెల్లువల్లో సుమారు 200 పశువులు మాత్రం చనిపోయివుంటాయి.

కొన్నిచోట్ల కోసి ఓదెలువేసివుండిన కంకులు పంట కొట్టుకొనిపోయింది.

పై వివరాలన్నీ కలెక్టరుగారు తెలియజేశారు. కలెక్టరు గూడూరు, పొదలకూరు, వెంకటగిరి వగైరా అన్నిప్రదేశాలకు వెంటనే పోయి, పరిస్థితులను స్వయంగా చూచి, తీసుకోవలసిన చర్యలగూర్చి అప్పటికప్పుడే వుత్తర్వు లిచ్చినట్లు తెలుస్తున్నది.

వివిధతాలూకాలలో తెగిన చెరువులవివరం కలెక్టరుకు చేరినంతవరకూ దిగువ యిస్తున్నాము. యిప్పటివరకు చేరినదానినిబట్టి 132 చెరువులు తెగినట్లు తెలుస్తున్నవి. యింకా లెక్కకురానివి యెన్నోవున్నవి.

వెంకటగిరి తాలూకా

జయంపు, కయ్యూరు సప్లయిఛానలు, బాలసముద్రం, అరిగేపల్లి, రాజానగరం, కొమ్మనేటూరు, చీకిరేనిపల్లి, పల్లివాడు పెద్దచెరువు, సిద్దాగుంట, బంగాలపల్లి, పెట్లూరుచేను, చిన గొట్లగుంట, మొగ్గలగుంట, రావిపాడు, యాచసముద్రం, అమ్మవారిపేట, బల్లాపురం, రామశాస్త్రిలఖండ్రిక, పిగిలాం కొత్తపాలెం, కొండాగుంట, పెద్దయ్యపాలెం, నాయుడుపాలెం, దాసులపల్లి, గొట్లవానిగుంట, పెట్లూరు చినచెరువు, పాపమాంబాపురం, సుబ్రహ్మణ్యం, అలిమిలి, వెందలి, చింతగుంట, పాపిరెడ్డిపల్లి, పాలెంపాడు, మన్నావూరు, తీర్థంపాడు, వెంబులూరు, గొంత్రిగుంట, హస్తకావేరి, బండారుగుంట, కామకూరు, పెదలందారుపల్లి వగైరా 43 చెరువులు.

ఆత్మకూరుతాలూకా

జార్వలగుంటపల్లి, కొల్లగుంట, పాకనాపురం, కమ్మయపాలెం రెండుచెరువులు, తెలుగురాయపురం, నాగులవెల్లటూరు, బిల్లపాడు, పాతపాడు చినచెరువు, పాడేరు, మంగుపల్లి, చిరమన.

చుండిఎస్టేటు

కలవపల్లె, పాలిశెట్టిపాలెం, ములగుంటపాడు, అమ్మవారిపాలెం.

కందుకూరుతాలూకా

దాగల్లు పెద్దచెరువు, మోపాడుచెరువు (రిజర్వాయరుగాదు), బుడ్డేపూడి, కొత్తపేట, పోలేరు వగైరా.

నెల్లూరుతాలూకా

సూళ్ళూరు చిన్నచెరువు, పల్లారు, బ్రహ్మదేవం, పెనుబర్తిచెరువులు.

కోవూరుతాలూకా

దగదర్తి పెద్దచెరువు, దగదర్తి ఛానల్,

● కొరకు 6 పేజీలో

గూడూరులో టెలిఫోన్ స్తంభాలు ఎక్కి ప్రాణాలు దక్కించుకున్న సంఘటన

★

గూడూరువద్ద చెరువులుతెగి, పడమటి గూడూరంతా జలమైపోయింది. వెల్లువ హెచ్చుతుండగా మార్గంలేక అనేకమంది టెలిఫోన్ స్తంభాలు ఎక్కి ప్రాణాలు దక్కించుకున్నారట. వీరి యీ ప్రమాద స్థితినిచూచి అధికారులు ప్రయత్నంచేసి పడవలుపంపేలోగా, దైవవశాత్తు ప్రవాహం తగ్గి, ఎవరికేలాంటి ప్రమాదమూ జరగలేదు.

గూడూరు వెల్లువల సందర్భంలో చేర్మెన్ శ్రీ సిద్దయ్యనాయుడు, కలెక్టరు, సబ్‌కలెక్టరు ప్రభృతులు ప్రశంసనీయమైన సేవచేశారు. —మా. వి.

మైకాగనులన్నీ ముంపు:

జిల్లాలో వర్షాలు
5 వ పేజీకొరవ

ఎకరాలపైరు నీటిలోవున్నది. సుమారు 20 పశువులు వెల్లువకు పోయినవి. జిల్లాకలెక్టరు, సబ్‌కలెక్టరు, తాసిల్దారు యీప్రదేశాలన్నిటిని స్వయంగాచూచి తగిన ఏర్పాట్లు చేసిరి.

—మునుబోలు రంగారెడ్డి

◆ ◆ ◆

ఏరూరు చెరువు

గూడూరుతాలూకా ఏరూరు చెరువుక్రింద చెర్వు లోతట్టు 700 ఎకరాల మాగాణివున్నది. 21 తేది వర్షాలకు యీ చెరువు అనేకచోట్ల గండ్లుపడి, మరమ్మత్తుకుకూడా సాధ్యంకాని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం వెంటనే యీ చెరువును మరమ్మత్తు చేయించవలెను.

—కొండమాచార్యులు.

◆ ◆ ◆

కోటప్రాంతం

21, 22 తేదులలో విపరీతంగా వర్షాలుపడినవి. స్వర్ణముఖినదికి వరదలు వచ్చినవి. బస్సులు చండోరువద్దనే నిలిచిపోవలసి వచ్చినది. చెరువులు నిండినవి. గండ్లుపడుట వగైరా ప్రమాదములేమియు జరుగలేదు. వంజవాక దొరువు మాత్రం ఒకచోట తెగినది. ఈకాలంలో వర్షాలు లేనందున చిత్తస్వాతి కార్తెలలో వర్షాలు కురిసినందున మెంటగొలుసులు పెట్టవలసిన వీలు లేకపోయింది. ఈవర్షమువలన తేమకొనుటకు పెరల నీళ్ల యిబ్బంది వుండబోదని రైతులు సంతోషిస్తున్నారు. ఇంజనుక్రింద సైద్దమూళ్ళం బాగున్నది. ఎలక్ట్రిసిటీ సప్లయిచేసివుంటే రైతులు యిప్పుడు ఆందోళన పడవలసిన అవసరంలేదు.

—నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి.

రాపూరు తాలూకాలో తెగిన చెరువులు

చీకవోలు - అక్టోబరు 22: కొండసముద్రం చెరువు 21 తేది రాత్రి కురిసిన విపరీతవర్షానికి తెగిపోయింది. పాతచెరువునుంచి కొండసముద్రం చెర్వుకువచ్చు కాల్వ మూడుచోట్ల తెగినది. పిల్లలచెర్వునుంచి పాతచెర్వుకు వచ్చుకాల్వ రెండు ప్రదేశములలో తెగినది. 100 ఎకరాలు వెల్లువకు పోయినది. రాపూరు తాలూకాలో అక్కమాంబాపురం, గిలకపాడు, వేపినాపి, వీరాయపాలెం, యేపూరువగైరా అనేకచెర్వులు తెగిపోయినవి. పాలూరు, అనంతమడుగువగైరా గ్రామాలలో సజ్జకంకుల రాసులుకూడా వెల్లువకు పోయినవి.

—బి. వెంచలనర్సారెడ్డి.

ఆత్మకూరు తాలూకా

ఆత్మకూరుతాలూకాలో: తోపుగుంట, తెలుగురాయపురం, బిల్లపాడు, నాగులవెల్లటూరు, వావిలేరు, తిమ్మాయపాలెం, కాలయపాలెంవగైరా చెరువులు తెగినట్లు తెలుస్తున్నవి.

నెల్లూరు తాలూకా

బొక్కలు వెంకనపాలెం చెరువు 22 తేది తెగి వెల్లువ గ్రామంమీద పడింది. కండ్లేరు పొంగి గ్రామములలో గండిపడి నిలిచింది. కొంతమంది గ్రామస్తులు గ్రామాన్ని వదలి మెరకప్రదేశాలకు పోయారు. వరి, మిరప వగైరాపైర్లు నష్టమయ్యాయి.

—వాకరెడ్డి కృష్ణారెడ్డి.

◆ ◆ ◆

మడమనూరుపొలాల్లో వెల్లువ పారినది. ఈ వెల్లువవల్ల పొలాల్లో మట్టిమేట్లు మరమ్మతులు కల్పించింది. ఇటీవల సంవత్సరాలలో యింత వర్షం ఎరుగమని పెద్దవారు చెప్తున్నారు.

—కలిచేటి పిచ్చిరెడ్డి.

మైకా గనులన్నీ మునిగిపొయ్యాయి

కొన్ని వందల మైకా గనులన్నీ మునిగిపోయి పనులు నిల్చిపోయ్యాయి. పిన్నేరు వెల్లువ పట్టాభిరాం మైకా గనిని ముంచివేసింది. ఆ సమయంలో పనిమనుష్యులెవ్వరూ లేనందున ప్రమాదమేమీ జరుగలేదు. ఇదే గనిలో 1946 లో వెల్లువవల్ల ఆరుమంది మరణించిన విషయం పాఠకులకు గుర్తువుంటుంది. సీతారాం, సుబ్బరాయుడు గనులు, పోగిపల్లె గనులు కూడా మునిగిపోయ్యాయి. పొదలకూరు గనులలోకూడా - ఒక్క మాన్‌స్టీమందరంతప్ప - పనులు జరుగుటలేదు. పొలమాను, పల్లెమిట్ట పై గనులలోమాత్రం మామూలుగా జరుగుతున్నవి. ఈ ప్రాంతానికి ఒక వారం రోజులు బయటి ప్రపంచంతో సంబంధంలేకుండా పోయింది.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.